జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 28 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 4 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528




## 'కొత్త లేబర్ కోడ్‌లతో'
# ఎన్నో ఉపయోగాలు

- అవగాహన కల్పించిన కేంద్రమంత్రి శోభా కరంద్లాజే
- నేటి నుంచి విజయవాడలో కార్మిక చట్టాలపై ప్రాంతీయ సదస్సు
- దక్షిణ ప్రాంతీయ కార్మిక, ఉపాధిశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో పాల్గొన్న కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే
- అపోహలు తొలగించేందుకు అవగాహన:

**అమరావతి**

కొత్త లేబర్ కోడ్‌ల ద్వారా ఏ రంగంలో పని చేసే కార్మికుడైనా కనీస వేతనం పొందగలరని కేంద్ర కార్మిక, ఉపాధిశాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే అన్నారు. కార్మిక చట్టాలు, ఇతర కీలక అంశాలపై నేటి నుంచి రెండు రోజుల పాటు విజయవాడలో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిరోజు కార్యక్రమంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శోభా కరంద్లాజే పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక సంస్కరణలు, కొత్త కార్మిక చట్టాల అమలు విధానం, కార్మికుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధి, కేంద్రం-రాష్ట్రాల సమన్వయంపై ఈ సదస్సులో చర్చించారు. - మిగతా3లో

## నిర్లక్ష్యం వహిస్తే
# వేటు తప్పదు



- పనితీరు బాగోకపోతే పదవులు ఊడతాయి
- నేతలకు చంద్రబాబు వార్నింగ్
- పార్టీ కంటే ఏదీ ముఖ్యం కాదు..
- పదవులు పొందిన నేతల పనితీరుపై ప్రతి 3 నెలలకోసారి సమీక్ష
- జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని దిశానిర్దేశం
- అధికారాన్ని నిలబెట్టుకోవడం అందరి బాధ్యత అని నేతలకు సూచన
- గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తీవ్ర విమర్శలు

**అమరావతి**

పార్టీ కంటే ఏదీ ముఖ్యం కాదని, ఏ నాయకుడైనా సరే నిర్లక్ష్యం వహించినా, వివాదాలు సృష్టించినా పక్కనబెట్టడానికి వెనుకాడబోనని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అధికారం వచ్చిందన్న భావనతో ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తూ కీలక - మిగతా3లో



## యాసిడ్ దాడి నిందితుల ఆస్తులు ఎందుకు వేలం వేయకూడదు

- రాష్ట్రాలకు సుప్రీం ప్రశ్న
- బాధితులకు పునరావాసం, పరిహారం, చికిత్స వంటి వాటికోసం ఈ ఆస్తిని వాడుకోవచ్చు
- యాసిడ్ దాడి బాధితులకు కనీస పరిహారంగా అందిస్తున్న రూ.3 లక్షలు సరిపోవని వ్యాఖ్య
- ఈ పరిహారం పెంచేందుకు అవసరమైతే నిందితుల ఆస్తుల్ని జప్తు చేసి, వేలం ఎందుకు వేయకూడదో చెప్పాలని సూచన



## ఆ ఉద్యోగుల గ్రాట్యుటీ గందరగోళానికి తెర

- రూ. 20 లక్షల పరిమితిపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు
- సీపీఎస్ఈ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపుపై ఏకీకృత మార్గదర్శకాలు విడుదల
- రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితిపై నెలకొన్న గందరగోళానికి తెర
- 2018 మార్చి 29 నుంచి ఈ పరిమితి అన్ని సంస్థలకు తప్పనిసరి
- అంతకుముందు కాలానికి సంస్థల ఆర్థిక స్తోమతే ప్రామాణికం
- 7వ వేతన సంఘం సిఫార్సులు సీపీఎస్ఈ ఉద్యోగులకు వర్తించవని స్పష్టీకరణ



## డిజిటల్ రూపంలో బడ్జెట్ పత్రాలు

- ముగిసిన హల్వా వేడుక...
- బడ్జెట్ ప్రవేశపెట్టేవరకు వాళ్లు బయటికి రారు!
- కేంద్ర బడ్జెట్ 2026-27 తయారీలో ముగిసిన హల్వా వేడుక
- ఈ వేడుకతో ప్రారంభమైన బడ్జెట్ అధికారుల 'లాక్-ఇన్' పీరియడ్
- ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- మొబైల్ యాప్‌లోనూ అందుబాటులో ఉండనున్న బడ్జెట్ పత్రాలు
- ప్రసంగం పూర్తయ్యాకే యాప్‌లో బడ్జెట్ వివరాలు వెల్లడి

## అంతా చంద్రబాబు
# సైనికులమే



- పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించాం
- 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించాం
- పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి లోకేశ్
- కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోంది
- రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తాం

**అమరావతి**

టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను - మిగతా3లో



## బంగ్లాదేశ్ జైలు నుంచి 23 మంది భారత మత్స్యకారులు విడుదల

- విశాఖ వాసులు కూడా!
- బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించడంతో గత ఏడాది అక్టోబర్‌లో 23 మంది అరెస్టు
- అరెస్టైన వారిలో 9 మంది విశాఖపట్నం మత్స్యకారులు
- భారీ భద్రతతో మోంగ్లా సీపోర్ట్‌కు తరలింపు

## 'అధైర్యం వద్దు..
# మీకు అండగా నేను ఉన్నాను'



- నకిలీ మద్యం కేసులో అరెస్టై 83 రోజుల పాటు జైల్లో ఉండి ఇటీవలే జోగి రమేష్, రాము విడుదల
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ సీపీ నేతలు, క్యాడర్‌కు భరోసా
- వైఎస్సార్సీపీ నాయకులు, క్యాడర్ ఎవరూ అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదు
- ధీటుగా ఎదుర్కొందాం



## ఎన్నికల వేళ భారత్‌పై పాక్ కరెన్సీ దాడి

ఎన్నికల ముందు దేశంలోకి కోట్ల నకిలీ నోట్లను పంపేందుకు డీ-కంపెనీ కుట్ర
పాకిస్థాన్‌లో ముద్రించి బంగ్లాదేశ్, నేపాల్ మార్గాల ద్వారా భారత్‌కు తరలింపు
అసలు నోట్లను పోలిన నాణ్యతతో ప్రింటింగ్.. గుర్తించడం అసాధ్యమని నిపుణుల అంచనా
పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా సరిహద్దుపై ప్రత్యేక నిఘా.. ఎన్నికలు జరిగే రాష్ట్రాలే లక్ష్యం
బంగ్లాదేశ్ సముద్ర మార్గం ద్వారా భారీగా కరెన్సీ చేరవేస్తున్నట్లు గుర్తింపు

**డీ-కంపెనీ కుట్రపై నిఘా వర్గాల అలర్ట్!**

# 'కొత్త లేబర్ కోడ్‌లతో' ఎన్నో ఉపయోగాలు

-మొదటిపేజీ తరువాయి

ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఢిల్లీ, పుదుచ్చేరిలకు చెందిన కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు. కొత్త లేబర్ కోడ్‌లపై అవగాహన కల్పించారు. చట్టాల అమలులో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కొత్త లేబర్ కోడ్‌ల అమలులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గతంలో ఐదేళ్లు పని చేస్తేనే గ్రాట్యుటీ వచ్చేదని, ఇప్పుడు ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఒక ఏడాది పూర్తయ్యాకే లభిస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడికి రాతపూర్వక నియామక పత్రం ఇవ్వడం తప్పనిసరి చేశామని, దీనివల్ల ఉద్యోగ భద్రత పెరుగుతుందని విజయవాడలో నిర్వహించిన దక్షిణ భారత ప్రాంతీయ కార్మిక, ఉపాధిశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో ఆమె తెలిపారు.

'స్విగ్గీ, జొమాటో వంటి సంస్థల్లో పని చేసే గిగ్ వర్కర్లకు తగిన గుర్తింపు ఇవ్వడంతోపాటు తొలిసారి వారికి చట్టబద్ధమైన గుర్తింపు లభిస్తుంది. వారి కోసం సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేస్తాం. మహిళలు తమ ఆమోదంతో నైట్ షిఫ్టుల్లో కూడా పని చేయవచ్చు. పని ప్రదేశాల్లో పూర్తి భద్రత ఏర్పాట్లు ఉంటాయి. 40 ఏళ్లు దాటిన కార్మికులకు యాజమాన్యాలు ఏటా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలి. సాధారణ పని గంటల కంటే ఎక్కువ పని చేస్తే రెట్టింపు వేతనం చెల్లించేలా ఈ కొత్త లేబర్ కోడ్‌లో మార్పులు చేశాం.' – శోభా కరంద్లాజే, కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి

కార్మిక రంగం భారత రాజ్యాంగం ప్రకారం ఉమ్మడి జాబితాలో ఉన్నందున, కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా వీటిని అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని మంత్రి శోభా కరంద్లాజే కోరారు. కేంద్ర కోడ్‌లకు అనుగుణంగా రాష్ట్రాలు తమ సొంత నిబంధనలను వెంటనే నోటిఫై చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఈ-శ్రమ్ ఉద్యమ్ పోర్టల్‌లతో రాష్ట్ర డేటాను అనుసంధానించాలని దీనివల్ల వలస కార్మికులకు ఎక్కడైనా పథకాలు అందుతాయని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో అసంఘటిత రంగ కార్మికులు, గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక శాఖ అధికారులకు కొత్త చట్టాలపై శిక్షణ ఇవ్వాలని, వారు ఇకపై కేవలం తనిఖీ చేసేవారు కాదని, పరిశ్రమలకు మార్గనిర్దేశం చేసే 'ఫెసిలిటేటర్లు'గా వ్యవహరించాలని అన్నారు.




29 పాత కార్మిక చట్టాల రద్దు: లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల కోసం ఒకే చోట దరఖాస్తు చేసుకునేలా సింగిల్ విండో విధానం డిజిటల్ వ్యవస్థ ద్వారా బలోపేతం చేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 2025 నవంబర్ 21 నుంచి తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను నవభారతావనికి ఓ గొప్ప వరంగా అభివర్ణించారు. కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు.

సదస్సులో పాల్గొన్న కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఢిల్లీ ప్రతినిధులకు స్వాగతం పలికారు. కొత్త లేబర్ కోడ్‌లు చరిత్రాత్మక సంస్కరణలుగా మారనున్నాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలకు స్వస్తి పలికి ఆధునిక చట్టాలకు శ్రీకారం చుట్టడం ఒక చారిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. మహిళా కార్మికుల రక్షణ, సమాన అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే కొత్త లేబర్ కోడ్‌ల ప్రధాన లక్ష్యమని వివరించారు.

అపోహలు తొలగించేందుకు అవగాహన: సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పాలన ద్వారా పారదర్శకత, వేగవంతమైన సేవలు, సులభమైన కంప్లయన్స్ సాధ్యమవుతాయని మంత్రి అన్నారు. మహిళల భాగస్వామ్యం పెంపు, పని ప్రదేశాల్లో భద్రత, సమాన అవకాశాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కొత్త కార్మిక చట్టాల అమలుకు ఐటీ ఆధారిత డిజిటల్ సిస్టమ్స్, ఆన్‌లైన్ మాడ్యూల్స్ కీలకమని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన, పారదర్శకమైన గ్రీవెన్స్ రెడ్రెసల్ వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. కొత్త లేబర్ కోడ్‌లపై ఉన్న అపోహలను తొలగించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు అవసరమని తెలిపారు. కార్మికులు, యజమానుల్లో నమ్మకం పెంపొందించేందుకు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యలు చేశారు. "పార్టీలో పదవులు పొందిన వారి పనితీరును ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తాను. సరిగా పనిచేయకపోతే వారిని తప్పించి, మరొకరికి అవకాశం కల్పిస్తాను. పార్టీలో తీసుకొస్తున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పు రావాలి. వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీలు కీలకమని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కూడా పార్లమెంట్ అధ్యక్షులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో కలిసికట్టుగా పనిచేయాలని, 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే మరో పది ఓట్లు అదనంగా వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. "ప్రజల భూముల పట్టాదారు పాసుపుస్తకాలపై, పొలం సరిహద్దు రాళ్లపై కూడా వాళ్ల ఫొటోలు ముద్రించుకున్నారు. చరిత్రలో ఎప్పుడైనా ఇలా జరిగిందా? ప్రజల ఆస్తుల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. అందుకే ఆ లోపభూయిష్టమైన చట్టాన్ని రద్దు చేశాం. ఏడాదిలోగా మళ్లీ సర్వేలు చేసి, ఎలాంటి సమస్యలు లేని పట్టాదారు పుస్తకాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి విషయంలో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, ఇప్పుడు మళ్లీ తాము రాజధానికి జీవం పోశామని అన్నారు. అమరావతే ఏకైక రాజధాని అని స్పష్టం చేస్తూనే, అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ ధ్యేయమని, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని పునరుద్ఘాటించారు. భోగాపురం విమానాశ్రయంలో 500 ఎకరాలు కొట్టేయాలని చూశారని, పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని ఎద్దేవా చేశారు.

### కార్యకర్తే అధినేత.. వారికి అండగా ఉండాలి

పార్టీలో కార్యకర్తే అధినేత అని, వారికి న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా ఉంటుందని చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని, పసుపు జెండా కోసం రక్తం చిందించారని గుర్తుచేశారు. "ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలి. నాయకులెవరూ కేడర్‌ను విస్మరించవద్దు. వారితో నిరంతరం అనుసంధానమై ఉండాలి" అని ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "మనం చేసే పనులు ఎంత ముఖ్యమో, మనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టడం కూడా అంతే ముఖ్యం. సోషల్ మీడియాలోనే కాదు, మౌత్ టు మౌత్ పబ్లిసిటీతో ప్రజలకు వాస్తవాలు వివరించాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సూపర్ 6 హామీలను సూపర్ హిట్ చేశామని, డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల భర్తీతో పాటు రోడ్ల మరమ్మతులు వేగవంతం చేశామని వివరించారు. రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కూటమి గెలిచేలా ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని కోరారు.

## అంతా చంద్రబాబు సైనికులమే

-మొదటిపేజీ తరువాయి

గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు మంత్రి. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు.

## 'అధైర్యం వద్దు.. మీకు అండగా నేను ఉన్నాను'

**తాడేపల్లి:** అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, తాను అండగా ఉంటానని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ సీపీ నేతలు, క్యాడర్‌కు భరోసా ఇచ్చారు. నకిలీ మద్యం కేసులో అరెస్టై 83 రోజుల పాటు జైల్లో ఉండి ఇటీవలే జోగి రమేష్, రాము విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం జోగి రమేష్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో తమను, తమ కుటుంబాన్ని అక్రమ కేసులతో టీడీపీ ప్రభుత్వం ఇబ్బందిపెట్టిన తీరును జోగి సోదరులు వైఎస్ జగన్‌కు వివరించారు. వైఎస్సార్సీపీ నాయకులు, క్యాడర్ ఎవరూ అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, ధీటుగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసానిచ్చారు. పార్టీ లీగల్ సెల్ నుంచి అవసరమైన న్యాయ సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా జోగి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకుని వారందరికీ వైఎస్ జగన్ ధైర్యం చెప్పారు.

## ఏపీలో రాజ్యసభ రేస్ షురూ...

**అమరావతి :** ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. ఈ ఏడాది జూన్ తో ఏపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. అంతకంటే ముందే వారి స్థానంలో కొత్తవారి ఎన్నిక జరగనుంది. అయితే కూటమికి స్పష్టమైన బలం ఉండడంతో.. ఆ నాలుగు స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి. వైసిపి కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడంతో ఆ పార్టీకి ఛాన్స్ లేదు. ఆ పార్టీ పోటీ చేయదు కూడా. ప్రస్తుతం వైసీపీకి ఏడుగురు ఎంపీలు ఉన్నారు రాజ్యసభలో. అయితే ముగ్గురు ఖాళీ కానుండడంతో నలుగురు సభ్యులు మిగలనున్నారు. అయితే కూటమి పార్టీలో మాత్రం చాలా మంది ఆశావహులు ఉన్నారు. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఈ ఏడాది జూన్లో ఏపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన సానా సతీష్, వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యం. ఏడాది కిందట సాన సతీష్ టిడిపి తరఫున గెలవడంతో ఆయనకు రెన్యువల్ చేయనున్నారు. అయితే మిగతా మూడు స్థానాల్లో తెలుగుదేశం పార్టీ ఎన్ని స్థానాలను తీసుకుంటుంది? జనసేనకు ఎన్ని? బిజెపికి ఎన్ని? అనేది చర్చ నడుస్తోంది. అయితే మొత్తం నాలుగు ఎంపీ స్థానాల్లో టిడిపికి మూడు, జనసేనకు ఒకటి దక్కే అవకాశం ఉంది. ఎందుకంటే గతంలో జనసేనకు అవకాశం కల్పించలేదు. బిజెపి ఎక్కువ ఎంపీ పదవులను దక్కించుకుంది. అందుకే ఈసారి బిజెపికి ఛాన్స్ లేదని.. జనసేనకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీకి మూడు పార్లమెంట్ స్థానాలకు గాను.. ఒకటి సానా సతీష్ కు కొనసాగింపు ఉంటుంది. మిగతా రెండు ఎంపీ పదవుల కోసం పార్టీలో విపరీతమైన పోటీ ఉంది. ముఖ్యంగా వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, భాష్యం రామకృష్ణ, గల్లా జయదేవ్, దేవినేని ఉమామహేశ్వరరావు.. ఇలా చాలామంది పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వర్ల రామయ్య గతంలో పార్టీ అధికారంలో లేనప్పుడే ఓడిపోతానని తెలిసి రాజ్యసభకు పోటీ చేశారు. అందుకే తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. మరోవైపు యనమల రామకృష్ణుడు సైతం రాజ్యసభ పదవి పై ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని రకాల పదవులు అనుభవించారు. అందుకే ఇప్పుడు పెద్దల సభకు వెళ్లాలని ఆయన భావిస్తున్నారు. భాష్యం రామకృష్ణ సైతం ఎంపీగా పోటీ చేయాలని చూశారు. అప్పట్లో అవకాశం దక్కలేదు. రాజ్యసభ ద్వారా ఆ కోరిక తీర్చుకోవాలని చూస్తున్నారు. గల్లా జయదేవ్ అయితే 2024 ఎన్నికలకు ముందు క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. అయినా సరే పార్టీతో అనుబంధం ఎక్కువ. రాజ్యసభ పదవి కోరుకుంటున్నారు. దేవినేని ఉమామహేశ్వరరావు అయితే పార్టీ కోసం టికెట్ వదులుకున్నారు. తనకు రాజ్యసభ ఇవ్వాలని కోరుతున్నారు. అయితే సాధారణంగా రాజ్యసభ పదవి అంటే కార్పొరేట్ సెక్షన్ తో కూడుకున్నది. జాతీయస్థాయిలో సంబంధాలు, పెద్ద పెద్ద వ్యవహారాలు చూసేవారికి ఆ పదవి కట్టబెడతారు. అందుకే ఈసారి కొత్త వ్యక్తులకు అవకాశం ఇచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. అనూహ్యంగా కొందరు వ్యక్తులు తెరపైకి వచ్చే అవకాశం ఉందని టిడిపి వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో చూడాలి. కానీ ఆశావహులు మాత్రం ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.

# త్వరలో లోకేష్‌కు పట్టాభిషేకం

**విజయవాడ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పట్టాభిషేకానికి ముహూర్తం రెడీ అయిందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి గా నారా లోకేశ్ ను వచ్చే ఏడాది చేయాలని అంతా సిద్ధం చేస్తున్నట్లు పార్టీలోనూ జోరుగా చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఢిల్లీలోనూ ఈ మేరకు బీజేపీ కే?ంద్ర పెద్దలతో ఈ విషయం చర్చించినట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనపడుతున్నాయి. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ భావినేతగా నారా లోకేశ్ ఇటు క్యాడర్ లోనూ, అటు నేతల్లోనూ ఫిక్సయిపోయారు. అయితే ముఖ్యమంత్రి పదవి చేపట్టే దెప్పుడు అన్న దానిపైనే జరుగుతున్న చర్చలు ఒక కొలిక్కి వచ్చినట్లు చెబుతున్నారు. ముందుగా ఉప ముఖ్యమంత్రి పదవి అన్న ప్రచారం జరిగినా దానిని కొట్టిపారేస్తూ ముఖ్యమంత్రి పదవి ఇవ్వడమే మంచిదన్న అభిప్రాయంలో నారా కుటుంబం ఉందని తెలిసింది.నారా లోకేశ్ పార్టీపైనా, ప్రభుత్వంపైన ఇప్పటికే పట్టు సంపాదించుకున్నారు. ఆయన విద్య, ఐటీ శాఖల మంత్రిగా ఉన్నప్పటికీ అన్ని శాఖల బాధ్యతను నారా లోకేశ్ పర్యవేక్షిస్తున్నారు. ఇక ఢిల్లీ స్థాయిలో చంద్రబాబు తో సమానంగా పర్యటిస్తూ కేంద్రమంత్రులను, బీజేపీ పెద్దలను తరచూ కలసి వస్తున్నారు. నారా లోకేశ్ ఎప్పటికైనా ఈ పదవి ఇవ్వడం తప్పదు. టీడీపీ క్యాడర్ అభిప్రాయం కూడా అదే. అయితే చంద్రబాబు నాయుడు ఈ టర్మ్ ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత వచ్చే ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తే అప్పుడు నారా లోకేశ్ ను ముఖ్యమంత్రిని చేద్దామని భావించినప్పటికీ కొన్ని కారణాలతో వచ్చే ఏడాది.. అంటే సార్వత్రిక ఎన్నికలకు రెండేళ్లకు ముందుగానే ముఖ్యమంత్రిగా నారా లోకేశ్ ను చేయాలని నారా కుటుంబం ఫిక్సయినట్లు వార్తలొస్తున్నాయి.తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ కేటీఆర్ ముఖ్యమంత్రి కాలేదు. 2023 ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలయింది. అందుకే ఈసారి నారా లోకేశ్ ను ముందుగానే ముఖ్యమంత్రిని చేసి ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో చంద్రబాబు కూడా ఉన్నారని తెలిసింది. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళతారన్న ప్రచారం కూడా గత కొద్ది రోజులుగా జరుగుతుంది. అందుకే మంత్రి వర్గ సమావేశానికి ముందు టీడీపీకి చెందిన మంత్రులతోనూ, పార్లమెంటు సమావేశాలకు ముందు పార్లమెంటు సభ్యులతో నారా లోకేశ్ సమావేశమయి వారికి దిశానిర్దేశం చేయడం కూడా ఆ ఆలోచనల్లో భాగమేనని అంటున్నారు. ముందుగా మంత్రివర్గ విస్తరణ చేయడంతో పాటు జగన్ పాదయాత్ర ప్రారంభం కాకముందే నారా లోకేశ్ ను ముఖ్యమంత్రి పదవి పై కూర్చోబెట్టాలన్న నిర్ణయానికి వచ్చినట్లు బలంగా అమరావతిలోనూ టాక్ వినిపిస్తుంది. మరి ఇది ప్రచారమా? లేక నిజంగా జరుగుతుందా? అన్నది చూడాలంటే మరికొన్ని నెలలు వేచి చూడక తప్పదు.




### గుంభనంగా క్యాడర్

చంద్రబాబు నాయుడు పాలనలో కొన్ని లోపాలు జగన్ తనకు అనుకూలంగా మలచుకునే అవకాశాలున్నాయి. కానీ టీడీపీ నాయకత్వం లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. ఎమ్మెల్యేల అవినీతి ఆరోపణలతో పాటు పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం కూడా ఈసారి టీడీపీకి అననుకూలత అని చెప్పాలి. చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గంలో పర్యటనకు వెళ్లినప్పటికీ అక్కడ టీడీపీ నేతలతో సమావేశం అవుతున్నా.. తాను చెప్పదలచుకున్నది చెప్పి వచ్చేస్తున్నారు. అంతే తప్ప వారి బాధలను, కష్టాలను కూడా స్వయంగా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. తాను చెప్పదలచుకున్న విషయాన్ని మాత్రం చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు.ఇక నారా లోకేశ్ కూడా క్యాడర్ ను పట్టించుకునే తీరిక.. సమయం ఆయనకు లేదు. కార్యకర్తలకు భరోసా ఉంటానని చెప్పిన లోకేశ్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. కనీసం టీడీపీ సోషల్ మీడియాలో కనిపించే నెగిటివ్ ఒపీనియన్ లను కూడా లోకేశ్ కు టీం చేర వేసే ప్రయత్నం చేయడం లేదు. దీంతో ఆల్ ఈజ్ వెల్ అన్న ఫీలింగ్ లో ఉన్నారు. కూటమిలోని మూడు పార్టీలు కలసి ఉంటే జగన్ ను సులువుగా ఓడించగలమన్న ధైర్యం మాత్రమే తండ్రీకొడుకుల్లో కనపడుతుంది తప్ప.. క్యాడర్ కష్టాలను పట్టించుకోవాలన్న ధ్యాస మాత్రం ఇసుమంతైనా పెట్టడం లేదు. అదేమంటే రాష్ట్రాభివృద్ధి కోసం అంటూ రాగాలు తీస్తున్నారు.దీంతో స్థానిక శాసనసభ్యులు కనీసం టీడీపీ శ్రేణులకు కూడా అందుబాటులో ఉండటం లేదు. స్థానిక నాయకత్వం వారి నుంచి ఏమి ఆశిస్తున్నారో తెలుసుకోవలసిన బాధ్యతను వారిద్దరిలో ఎవరో ఒకరు తీసుకోకపోతే పార్టీకి నష్టం వాటిల్లుతుంది. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ఫిక్స్‌డ్ ఓటు బ్యాంక్‌ను కదిలించటం చాలా కష్టం. టీడీపీకి ఉన్న ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవాలి, తటస్థ ఓటర్లను మెప్పించాలి. ప్రస్తుతం ఉన్న తీరులో టీడీపీ శ్రేణులే స్తబ్దుగా ఉన్నారు. చంద్రబాబు, లోకేశ్ లుపాలనలోనే మునిగిపోవటం టీడీపీకి నష్టం చేస్తుందేమో అన్న ఆందోళన టీడీపీని అభిమానించే వారిలో ఉన్నారు. ఏ ఏ వర్గాలు కూటమి ప్రభుత్వం పాలనపై అసంతృప్తిగా ఉన్నారన్న ప్రయత్నం చేయకపోగా.. సూపర్ సిక్స్ అమలు చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం వల్ల నష్టం తప్ప లాభం ఏమీ ఉండదన్నది ఇప్పటికైనా పసుపు పార్టీ నాయకత్వం గుర్తించ గలిగితే కొంత నష్టనివారణ చేపట్టవచ్చు.

# అమరావతికి చట్టబద్ధత..

**అమరావతి :** అమరావతి రాజధాని కి చట్టబద్ధతపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ చట్టం చేయనున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు వరుసగా కేంద్ర మంత్రులతో సమావేశాలు కావడం.. టిడిపి తో పాటు కూటమి ఎంపీలకు కీలక సూచనలు చేయడం చూస్తుంటే మాత్రం బిల్లు పార్లమెంట్ లోకి వస్తుందని అర్థమవుతోంది. అయితే ఇప్పుడు ఆ 29 గ్రామాలను మాత్రమే కలిపి అమరావతిగా గుర్తిస్తారా? లేకుంటే పక్కన ఉన్న విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ గుర్తిస్తారా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటికే అమరావతి అంటే మున్సిపాలిటీ కాదు అని.. అదో మహానగరం గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కేంద్రం చట్టబద్ధత కల్పిస్తున్న దృష్ట్యా అమరావతిని మరింత విస్తృతపరచి గుర్తించాల్సిన అవసరం ఉంది. విజయవాడ తో పాటు గుంటూరు నగరాలను కలిపితేనే.. అమరావతి అనేది ఒక అద్భుతమైన నగరంగా ఆవిష్కృతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అందరి అభిప్రాయంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. దాదాపు 50 వేల ఎకరాల వరకు సమీకరించి అమరావతి రాజధాని పనులను మొదలుపెట్టారు. ఇంతలోనే అధికార మార్పిడి జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో అమరావతి నిర్వీర్యం అయింది. గత ఐదేళ్లపాటు అమరావతి రైతులు పడరాని పాట్లు పడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి చుక్కలు చూపించింది. ఇప్పుడు కూటమి అధికారంలోకి



రావడంతో అమరావతికి పునరుజ్జీవం వచ్చింది. అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి కూడా. అయితే ఇప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధానిపై విషం కక్కుతూనే ఉంది. దీంతో అమరావతికి చట్టబద్ధత తెస్తే కానీ తమకు శాంతి ఉండదని అమరావతి రైతులు కోరుతూ వచ్చారు. అందుకే ఏపీ విషయంలో ప్రత్యేక పరిగణలోకి తీసుకొని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది.అయితే కేవలం 29 పంచాయితీలను మాత్రమే అమరావతిగా గుర్తిస్తే ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికే అదనపు భూసేకరణ చేపడుతున్నారు. చెంతనే విజయవాడ ఉంది. ఆపై గుంటూరు నగరం కూడా ఉంది. కృష్ణా,గుంటూరు, ఎన్టీఆర్ తో పాటు పరిసర జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను అమరావతిలో చేర్చితే ఇదో మహానగరంగా, ప్రపంచ స్థాయి నగరంగా గుర్తించబడుతుంది. ఇప్పటికే అమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రణాళిక. అందుకు తగ్గట్టు చంద్రబాబు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇటువంటి తరుణంలో ఆ 29 పంచాయితీలకే అమరావతిని పరిమితం చేయడం ఎంత మాత్రం సుముఖత కాదు. అయితే అందుకే సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో పాటు ఎంపీలతో సమన్వయం చేసుకుంటున్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత విషయంలో సానుకూలతలకు ప్రయత్నిస్తున్నారు. విస్తృత సంప్రదింపులు జరపాలని పార్టీ ఎంపీలకు సూచిస్తున్నారు. మొత్తానికైతే అమరావతి చట్టబద్ధత విషయంలో ఏం జరుగుతుంది అనే దానిపై అంతటా చర్చ నడుస్తోంది.

## ఎన్ టి ఏ బద్వేల్ మండల కమిటీ ఏకగ్రీవం



**గోపవరం జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ వెంకటేష్ ) :** నోబుల్ టీచర్స్ అసోసియేషన్.ఎన్ టి ఏ. బద్వేల్ మండల కార్యవర్గాన్ని రీజియన్ కార్యాలయం నెల్లూరు రోడ్ బద్వేల్ నందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర నాయకులు రవి శంకర్ తెలిపారు. ఈ మండల కమిటీని ఎన్నుకొనుటకు పరిశీలకులుగా జిల్లా గౌరవాధ్యక్షులు కూరాకు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ బద్వేల్ మండల అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల ఎల్లుగారి పల్లెలో పనిచేస్తున్న ఎస్ డి ఆనంద్ ను, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల శంకరాపురంలో పనిచేస్తున్న సగల నాగరాజును, ఆర్థిక కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల తిరువెంగళాపురం లో పనిచేస్తున్న మీసాల వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆనంద్,నాగరాజు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు గా పని చేస్తామని అలాగే మండలంలోని విద్యాభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. ఉపాధ్యాయుకు మండల, జిల్లా స్థాయి లో ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అలాగే ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను మరియు ఆర్థిక ప్రయోజనాలను జిల్లా, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లి సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఏ నాయకులు సుబ్బరాయుడు, రవి, మల్లికార్జున,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెగిపడిన విద్యుత్ వైర్లు......తప్పిన పెను ప్రమాదం



**హోళగుంద, జనవరి 27, ప్రజా జ్యోతి న్యూస్:-** మండల కేంద్రంలోని స్థానిక వాల్మీకి సర్కిల్ వద్ద మూగ జీవాల కోసం ట్రాక్టర్లో తరలిస్తున్న గడ్డి తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. వైర్లు తెగి మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అదృష్ట వశాత్తు మంటలు ట్రా క్టర్ లో ఉన్న గడ్డికి తగలకపోవడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే అప్రమత్తమైన యువకులు అటుగా వస్తున్న వాహనాలను నిలిపేశారు. విద్యుత్ సబ్స్టేషన్కు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విద్యుత్ సబ్స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వైర్లకు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఇటీవల వాల్మీకి సర్కిల్ నుండి స్థానిక బస్టాండు వరకు సిసి రోడ్డు నిర్మించడంతో రోడ్డు ఎత్తు పెరిగిందని, విద్యుత్ అధికారులు స్పందించి కొత్త పెద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉంటాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు




**మైలవరం ( ప్రజా జ్యోతి) :** మైలవరం మండలంలోని జెడ్పీ హైస్కూల్ (గ్రానూ) పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటకాలు ప్రేక్షకుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందాయి. ముఖ్యంగా బాలికల నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కళలు, క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఉపాధ్యాయుల సేవలు, విద్యార్థుల ప్రతిభ పాఠశాల గర్వకారణమని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. వేడుకల ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా త్యాగరాజ స్వామి తృతీయ ఉత్సవం



**మైలవరం( ప్రజా జ్యోతి) :** మైలవరం మండలం వేపరాల గ్రామంలో శ్రీ త్యాగరాజ స్వామి తృతీయ ఉత్సవం భక్తుల కోలాహలం మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పుష్పాలంకరణతో శోభాయమానంగా అలంకరించి గ్రామ వీధుల గుండా వైభవోపేత ఊరేగింపు చేపట్టారు.ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా జోగులాంబ గద్వాల జిల్లా వి. కె అంజి బ్యాండ్ సెట్ సంగీత ప్రదర్శనతో పాటు, చెన్నై నుండి వచ్చిన స్పెషల్ లేడీస్ సన్నాయి--సెక్సోఫోన్ బృందం మధుర సంగీతంతో భక్తులను అలరించింది. బ్యాండ్, వాయిద్యాల నడుమ సాగిన స్వామివారి ఊరేగింపు గ్రామాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపింది.గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరేగింపుకు విశేష శోభను చేకూర్చగా, చిన్నారులు నుంచి వృద్ధుల వరకు అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అలాగే ఉత్సవ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. త్యాగరాజ స్వామి తృతీయ ఉత్సవం సందర్భంగా వేపరాల గ్రామంలో భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం కనువిందు చేయగా, కార్యక్రమం ప్రశాంతంగా గ్రామ పెద్దలు అలాగే నాయీ బ్రాహ్మణ సంఘాల వారు అందరూ కలిసి విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సులపై అవగాహన



**గుంతకల్లు జనవరి 27 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్.కె.పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్)లో మంగళవారం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేక ఓపెన్ డే కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. కళాశాల విద్యా శాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి గుంతకల్లు మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఇంటర్మీడియట్ విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఈ ఓపెన్ డే కార్యక్రమం ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అందుబాటులో ఉన్న వివిధ డిగ్రీ కోర్సులు, సింగిల్ మేజర్ ప్రోగ్రామ్స్, అకడమిక్ విధానం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్తు ఉపాధి అవకాశా లపై సమగ్ర అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు కళాశాల లైబ్రరీ, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబొరేటరీలను సందర్శించి, ల్యాబ్?లలో ప్రాక్టికల్ సెషన్లలో పాల్గొని హ్యాండ్స్-ఆన్ అనుభ వం పొందారు. అలాగే జెకెసి కేంద్రం, వివిధ విభాగాల అధ్యా పకులతో పరస్పర చర్చలు, సైన్స్ ఎగ్జిబిషన్లు, పోస్టర్ ప్రెజెం టేషన్లను ఆసక్తిగా వీక్షించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్ష లకు ఉపయోగపడే విధంగా నిర్వహించిన ప్రాక్టికల్ డెమో సెషన్లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. విద్యార్థుల నుంచి వారి కోర్సు ఎంపికపై అభిప్రాయాలను సేకరించడంతో పాటు, కళాశాల విద్యా సామర్థ్యాన్ని ప్రతిబిం బించే వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలో ఉన్న అకడమిక్ వాతావరణం, మౌలిక వసతు లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. కె . గోపి నాయక్ మాట్లాడు తూ ఈ ఓపెన్ డే కార్యక్రమం ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నత విద్యా భ్యాసంలో సరైన నిర్ణయం తీసుకునేందుకు ఎంతో దోహదపడిందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన అధ్యాపకులు, సిబ్బంది మరియు పాల్గొన్న విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.


# వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామాన్ని అభివృద్ధి పరిచే నాయకుడికి ఓటేయండి..!!

నేను సర్పంచ్ అయితే...!!

దీర్ఘకాలిక సమస్యలను..మౌలిక సమస్యలను పరిష్కరిస్తా..!!

హిందూ స్మశాన వాటికను...క్రైస్తవ స్మశాన వాటికలను అభివృద్ధికి పరుస్తా..!!

ఎంపీటీసీ మెంబర్ కందుల ఏసు రాజు...!!




**జి.కొండూరు:( జనవరి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరులో మంగళవారం జి.కొండూరు ఎంపీటీసీ మెంబర్ కందుల ఏసు రాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ... వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామంలో పేరుకుపోయిన దీర్ఘకాలంగా వున్నా సమస్యలను అలాగే మౌలిక సమస్యలను పరిష్కరించి, గ్రామాన్ని అభివృద్ధి పరిచే నాయకుడికి మీ పవిత్రమైన ఓటును వేయాలని ఓటర్లను కందుల ఏసు రాజు కోరారు. ఈ సందర్భంగానే కందుల ఏసు రాజు మాట్లాడుతూ...ఇప్పటివరకు అనేక గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చాయని, ఎంతోమంది సర్పంచులు పదవులు నిర్వహించారని, కానీ జి.కొండూరులో దీర్ఘకాలంగా వున్నా సమస్యలను పరిష్కరించపడలేదన్నారు. ఈసారి వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో... తాను సర్పంచ్ గా పోటీ చేస్తానని,తాను సర్పంచుగా ఎన్నిక అయితే...ప్రధానంగా జి.కొండూరులోని హిందూ స్మశాన వాటికను అలాగే క్రైస్తవ స్మశాన వాటికను మూలిక వసతుల ఏర్పాటుకు అభివృద్ధి పరుస్తారన్నారు. అలాగే జి.కొండూరు లో మండలంలో అనేకమంది ప్రతి సంవత్సరం విద్యార్థినీ...విద్యార్థులు పదో తరగతి పాసైన తర్వాత పై చదువుల నిమిత్తం 15,20 కిలోమీటర్ల దూర ప్రాంతానికి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అలా కాకుండా మండల కేంద్రమైన జి. కొండూరులో ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేస్తే,విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. తాను సర్పంచు అయితే జిల్లా ఉన్నతాధికారులతోనూ, పై స్థాయి ప్రజాప్రతినిధులతోనూ మాట్లాడి,జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.అలాగే మండల కేంద్రమైన జి.కొండూరులో ప్రతిరోజు ప్రయాణం చేసే ప్రయాణికులకు బస్టాండ్ సౌకర్యం లేక ఎండ... వానలకు ఇబ్బంది పడుతూ.. రోడ్లపైనే ప్రయాణికులు బస్సు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుం దని, అలా కాకుండా ఏదో ఒక ప్రదేశంలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేసి ప్రయాణికుల సమస్యల పరిష్కరిస్తారని కందుల ఏసు రాజు తెలిపారు. అలాగే జి.కొండూరులో ప్రతి వీధికి డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు, కావాల్సిన చోట సీసీ రోడ్లను నిర్మిస్తానని,క్రమం తప్పకుండా కృష్ణా జలాల తాగునీటి సమస్య పరిష్కరిస్తారని కందుల ఏసు రాజు తెలిపారు.అలాగే పుట్టిన ఊరికి,సొంత గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపన నాలో ఉందని, కావున వచ్చే గ్రామ పంచాయతీసర్పంచుఎన్నికల్లోఓటర్లునన్ను బలపరచాలని,కందుల ఏసు రాజు కోరారు.

## పేదల పొట్ట కొడుతున్న ప్రభుత్వాలు: సీపీఎం

### మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



**కూనవరం,జనవరి 27 (ప్రజాజ్యోతి):** పేర్లు మార్చుతూ,చట్టాలకు సవరణలు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల పొట్ట కొడుతున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు తీవ్రంగా విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రాంజీ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న రెండు పూటల ఫేస్ హాజరు విధానాన్ని వెంటనే తొలగించాలని కోరారు.అలాగే సాగు చేస్తున్న ప్రతి గిరిజన పేద రైతు భూమిని ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కూనవరం మండలం అభిచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య కలిసి మంగళవారం పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. కూలీలకు న్యాయం చేయాలంటే ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయడమే మార్గమని వారు స్పష్టం చేశారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె




**గుత్తి జనవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్లు ఇచ్చిన పిలుపు మేరకు, నేడు గుత్తిలోని ఎస్?బీఐ ప్రధాన శాఖ ఎదుట బ్యాంకు అధికారులు, సిబ్బంది నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజుల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బ్యాంకుల బంద్?కు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, "బైపార్టైట్ సెటిల్?మెంట్ ద్వారా ఆమోదించబడిన ఐదు రోజుల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. బ్యాంకింగ్ రంగం ప్రజలకు మరియు మానవ సేవలకు ఎంత ముఖ్యమో వివరించి, ఉద్యోగుల హక్కులపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడమే తమ లక్ష్యమని తెలిపారు.

## పోరుమామిళ్లలో నీటి కష్టాలు:

### పది రోజులుగా గణేష్ నగర్?లో నిలిచిన సరఫరా!



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** కడప జిల్లా పోరుమామిళ్ల మండల కేంద్రంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలో గల గణేష్ నగర్ వాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. స్థానిక బోర్ మోటార్ పంపు పడిపోయి పది రోజులు గడుస్తున్నా, అధికారులు ఇప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తీవ్ర ఇబ్బందుల్లో కాలనీ వాసులుగణేష్ నగర్?లో మోటార్ పాడవ్వడంతో ఆ ప్రభావం చుట్టుపక్కల ఉన్న రాఘవేంద్ర నగర్, ఎస్టీ కాలనీలపై కూడా పడింది. గత పది రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో:మంచినీటి కోసం మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజువారీ అవసరాలకు నీరు లేక పనులన్నీ నిలిచిపోతున్నాయని వాపోతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా, సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు."పది రోజులుగా చుక్క నీరు రాక అల్లాడుతున్నాం. అధికారులకు మా కష్టాలు కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదు. వెంటనే మోటార్ రిపేర్ చేయించి నీటి కష్టాల నుండి మమ్మల్ని గట్టెక్కించాలి." - స్థానిక నివాసిఅధికారులకు విన్నపం నీటి సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మోటార్ పంపును పునరుద్ధరించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "డిజిటల్ స్కిల్ పర్ ఉమెన్"పై సర్టిఫికెట్ కోర్స్



**చింతూరు జనవరి 26 ప్రజాజ్యోతి :** చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉష ఆర్థిక సహకారంతో బ్లాక్ బక్స్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా మంగళవారం డిజిటల్ స్కిల్ పర్ ఉమెన్ అనే అంశంపై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ బక్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన జె. హేమంత్ కుమార్ కంప్యూటర్ ఆధారిత సేవలు గురించి విపులంగా తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో డిజిటల్ సేవల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. పీఎం ఉష కోఆర్డినేటర్ జి.వెంకట్రావు మాట్లాడుతూ మహిళ సాధికారిత సాధించడానికి డిజిటల్ విద్య ఎంతగానో దోహదపడుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్. శేఖర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) విద్యను అవలంబించుట తప్పనిసరి అన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. కె. శకుంతల మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుత రోజుల్లో కంప్యూటర్ నైపుణ్యాల ద్వారా భవిష్యత్తులో ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండ గుహల్లో స్వయంభువుగా వెలసిన మహిమాన్వితుడు - శ్రీ సిద్దేశ్వరుడు..

### నేడు శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం...

**హోళగుంద, జనవరి 27,ప్రజా జ్యోతి న్యూస్ :-** కొండ గుహల్లో స్వయంభువుగా వెలసి, మహా మహిమాన్వితుడుగా అందరినీ తన చల్లని దీవెనలు అందించే దైవం,కోరిన వారి కోర్కెలను తీరుస్తూ కొలిచే వారికి కొంగుబంగారంగా నిలిచే దైవం హోళగుంద మండల కేంద్రంలో కొలువైన శ్రీ సిద్ధేశ్వర స్వామి. ఇలాంటి మహిమలు గల సిద్ధేశ్వరుని మహారథోత్సవం కార్యక్రమం జనవరి 28వ తేదీన అశేష భక్తజన సందోహం మధ్య వైభవంగా జరగనుంది.

**శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు....** శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా జనవరి 23 శుక్రవారం వ తేదీన కంకణ ధారణతో శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా 26 సోమవారం నంది ఉత్సవము,27 న మంగళవారం గజోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా నేడు శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవ కార్యక్రమం వేలాదిమంది భక్తుల నడుమ వైభవంగా సాగనుంది. రథోత్సవ ఉత్సవాలలో ప్రత్యేకమైన లంకాదహన కార్యక్రమము ఈనెల 29 తేదీన గురువారం నాడు సిద్ధేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించనున్నారు.రథోత్సవ ఉత్సవాలకు సంబంధించి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ,మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవానికి ఏర్పాట్లను పూర్తి చేశారు.

**హోళగుంద శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ చరిత్ర...** కర్నూలు జిల్లాలోనే పశ్చిమ ప్రాంతంలో మారుమూల మండలం హోళగుంద కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతం. మండల కేంద్రం హోళగుంద నందు వెలిసిన శ్రీ శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయానికి 400 సంవత్సరాల క్రితం చరిత్ర ఉంది. ఇక్కడ స్వయంభుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల భక్తులతో ప్రతినిత్యం పూజలు అందుకుంటున్నారు. గత 58 సంవత్సరాల క్రితం ఆర్కియాలజీ విభాగం వారు గ్రంథస్తం చేసిన ఆలయ చరిత్ర వివరాలు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం ధార్వాడ యూనివర్సిటీలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం మాఘమాసం శుద్ధదశమి రోహిణి నక్షత్రం నాడు జరిగే రథోత్సవానికి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు.



రథోత్సవ ఉత్సవాలలో ప్రత్యేకమైన లంకాదహన కార్యక్రమానికి సుమారు 6 లక్షల రూపాయలు వెచ్చించి రకరకాల, రంగురంగుల బాణాసంచాను వివిధ రూపాలుగా తయారు చేసి వాటిని పేల్చుతూ ప్రేక్షకులను అలరించడం ఇక్కడి ఆనవాయితీ. స్వయంభువుగా వెలసి మండలకేంద్రంలో కొలువై, విశేష పూజలు అందుకుంటున్న సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం వెనుక 400 సంవత్సరాల చరిత్ర కనిపిస్తుంది. రథోత్సవ నిర్వహణను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా సంపన్న గౌడ కుటుంబ సభ్యులు గత కొన్ని వందలాది సంవత్సరాలుగా తమ సొంత ఖర్చులతో ఉత్సవాలను ఘనంగా ఏమీ లోటు లేకుండా జరుపుతారు. పూర్వం ఆలయ ధర్మకర్త వంశీకులైన కొత్రేగౌడకు కలలో కనిపించిన సిద్ధేశ్వరుడు తాను కొండ గుహలలో స్వయంభువుగా వెలిసి ఉన్నానని, తనకు ఆలయం నిర్మించి పూజలు జరపాలని సిద్ధేశ్వరుడు కోరారు. మరుసటి రోజు ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశానికి వెళ్లి వెతకగా అక్కడి గుహ ప్రాంతాలలో స్వయంభువుగా వెలసిన ఈశ్వరలింగం కనిపించడంతో ఆనందాశ్చర్యాలతో పరవశించి, ఆలయం నిర్మించి, నాటి నుండి నేటి వరకు పూజలు నిర్వహిస్తూ ఉన్నారు. కొత్రేగౌడ ఆలయాన్ని నిర్మించగా ఆయన కుమారుడు అమర గౌడ ఆలయ ప్రతిష్టను ఇనుమడింపచేస్తూ, ఆలయ గోపురాన్ని 165 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టి మహారథాన్ని తయారుచేయించి రోహిణి నక్షత్రం, మాఘ శుద్ధ దశమి నాడు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. అంతేకాకుండా నాటి బ్రిటిష్ గవర్నమెంట్ నందు కూడా వీరి కుటుంబీకులు ఎన్నో సేవలు అందిస్తూ ఉండటంతో అప్పటి బ్రిటిష్ యువరాణి వీరికి "రాజా" అన్న బిరుదును కూడా బహుకరించినట్లు చరిత్ర చెబుతోంది. అంతేకాకుండా వీరు రాచరిక పరిపాలన చేస్తూ ఆనాడు చుట్టుపక్కల గ్రామాల్లోనే కాక హోళగుంద హాలహర్వి మండలాలలో సైతం వేలాది ఎకరాల భూమిని నాటి ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారని, అందులో అప్పట్లో ఉన్న ప్రభుత్వాలు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించటమే కాక ఎన్నో ఎకరాలు విరాళంగా ఇచ్చిన ఘనత కూడా నాటి కొత్రే గౌడ కుమారుడు, అమర గౌడ వంశీకులకు ఉంది. విరాళ దాతలుగా కాకుండా వారి కుటుంబ సభ్యులు నేటికీ సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి వ్యవహరించటం హోళగుంద మండలానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేవిగా ఉన్నాయి.మహారథోత్సవ వేడుకలకు గ్రామాల్లోని భక్తులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుండి వేలాదిగా వచ్చి రథోత్సవ వేడుకలతో పాటు లంక దహన కార్యక్రమానికి హాజరై వసంతోత్సవంతో రథోత్సవ వేడుకలు ముగియడంతో భక్తులు తరించి పోతారు. ఈ రథోత్సవ ఉత్సవాలకు వివిధ పార్టీల నాయకులు సైతం వచ్చి స్వామివారిని దర్శించుకోవటం ఇక్కడి విశేషం.

**శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు...** రథోత్సవ ఉత్సవాలలో భాగంగా గతకొన్ని సంవత్సరాలుగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బయలు నాటకములు, గడి నాడు కన్నడ కళా యువక సంఘం ఆధ్వర్యంలో హోళగుంద కన్నడ నాటిక అభిమాన కళాకారులచే లంకా దహనం రోజు రాత్రి, కన్నడ నాటకమును ప్రదర్శించడం జరుగుతుంది.

**రథోత్సవ వేడుకలకు భద్రతా ఏర్పాట్లు...** రథోత్సవ వేడుకలను తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలువది రంగమ్మ, సర్పంచ్ తనయుడు చలువాది పంపాపతి, పంచాయితీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి వెంకట్రామయ్య, ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి,హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల, పోలీసు సిబ్బంది తగు భద్రత ఏర్పాట్లను పూర్తి చేశారు.

# నిరంతరంవ్యవసాయ పనులు!...

**వ్యవసాయకూలీలకు ఏడాది మొత్తం ఉపాధి!...**
**పోలవరంప్రాజెక్టు రాష్ట్రానికి వరం!...**
**మరి నిర్వాసితులకు శాపంగా మారనుందా?!...**
**సిరిసంపదలకొలువు!...**
**బంగారం పండే భూములు!...**
**సర్వంకోల్పోతున్ననిర్వాసితులు!...**



**వి.ఆర్.పురం,జనవరి27(ప్రజాజ్యోతి) :** ప్రకృతి అందాలకు నెలవు,నిరంతరం వ్యవసాయ పనులు,వ్యవసాయ కూలీలకు సరోపోయేంత ఉపాధి.కనువిందు చేసే పాపికొండల అందాలు,అన్నీ పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగ చేస్తున్నాం, కష్టాలుమాకే!కన్నీళ్లుమాకే!పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒకవరం,మరినిర్వాసితులకు శాపంగా మారనుందా? సిరిసంపదల కొలువు,బంగారంపండే భూములు సర్వంపోలవరంప్రాజెక్టులో ముంపునకుగురౌతున్నాయి.సర్వం కోల్పోతున్నారు. నష్టపరిహారం ఇవ్వడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పుట్టిపెరిగిన ఊర్లలో ఒకరికి ఒకరు సంబంధం లేకుండా వెళ్ళాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిర్వాసితులకు ప్రభుత్వం ఏమిచ్చినా తక్కువే!స్నేహితులను ఇవ్వగలదా? శ్రేయోభిలాషులను ఇవ్వగలదా?ఏవ్వారినీ ఇవ్వలేదు.ఇది 100%నిజం,ఈగాలి,ఈనీరు,ఈ వాతావరణం, ఈపలకరింపులు,కల్మషంలేని బాంధవ్యాలు మనుషులు,ఇక్కడే సాధ్యం .పరిహారం ఇవ్వాలంటే సవాలక్షసర్వేలు,పేర్లురాకపోతే ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు,సర్వేలపేరుతో తప్పులు ఉద్యోగులే పేర్లు తప్పుగా రాస్తారు.వాటినిమార్చేందుకు పనులుమానేసి,కాళ్ళు చెప్పులు అరిగేలా తిరిగినా!మార్చరు.వారు చేసేతప్పులు చెప్పుకుంటూ పోతే ఈరోజంతా సరిపోద్ది.పోలవరం ప్రాజెక్టుకో సంసర్వంత్యాగంచేస్తే కష్టాలు,కన్నీళ్ళుతప్ప మాకుమిగిలేది శూన్యం.బంగారం పండేభూములు,నిరంతరం పనులుదొరికే మా ఊర్లు(గ్రామాలు)విచారణ లేని జీవితాలు,చుట్టూ జీవనాధులు,అహాహ్లాదానికి కేరాఫ్ గానిలిచే స్వచ్ఛమైన!గాలి, నీరు, అద్భుతమైన అడవులు,కనువిందు చేసే పాపికొండలు, ప్రకృతి సౌందర్యానికి నెలవు!మాపల్లెలు,ఇంకాఏం కావాలి?ఇవన్నీ ఇవ్వాగలరా!ఇవ్వకపోగా!ఇంటి సర్వేలు,ఆర్ఆర్,సర్వేల పేరుతో మానసికంగా చంపేస్తున్నారు.మనోవేదనతో కృంగికృశించేలాచేసి మనశ్శాంతి లేకుండాచేస్తున్నారు.ఆధార్ కార్డులో తప్పులు,రేషన్ కార్డులో తప్పులు బర్త్ సర్టిఫికెట్ లో తప్పులు, ఇవన్నీఎవరు చేశారు.ఆలోచన చేయండి.గిరిజనులు ప్రభుత్వం కార్యాలయాలచుట్టూ!ప్రదక్షిణలు అమాయకులు ఏంచేస్తారు. చెప్పండి.అధికారులుమాట వినరు,పనిచేయరు.ప్రతీపనికి కడితే ఏలా?ప్రభుత్వం వారు ఇచ్చే ఆర్ఆర్,ఫ్యాకేజీ,వరదలు చుట్టు ముట్టిన సందర్భంలో?దోమలు వృద్ధిచెంది,ఒక ఇంట్లో రెండుసార్లు డెంగ్యూ జ్వరంవస్తే సమాప్తం.ఇదిప్రభుత్వ పెద్దలకు తెలియదా?పోలవరంప్రాజెక్టు కోసంఇంతత్యాగంచేస్తే సర్వేల పేరుతో నరకం చూపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ మాట్లాడే తీరువేరు.రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడే తీరువేరు. అధికారులు తీరు,మరోలా నిర్వాసితుల కష్టాలు తీర్చేఅధికారి కావాలి,రావాలి!మానవత్వం,సమానత్వం,మూర్తీభవించేలా నిర్వాసితులను ఆదుకోవాలి,ఎనకనుంచి ఏనుగులు పోయినా పర్వాలేదు, కానీ ముందునుండి చీమలు కూడా పోవద్దనే సంధంగా అధికారులు వ్యవహారించే తీరు నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేస్తుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,జలవనరులశాఖమంత్రి నిమ్మల రామానాయుడు,చొరవ చూపాలని,జిల్లా కలెక్టర్ కు కఠినమైన ఆదేశాలు,స్వతంత్ర ప్రతిపత్తి, ఇవ్వాలని, నిర్వాసితులను కన్ఫ్యూజ్ చేయకుండా,పైఅధికారుల పర్యవేక్షణతో,మధ్యవర్తులులేకుండా!కనీసం నిర్వాసిత గ్రామాలకు వెళ్లేముందు నిర్వాసిత గ్రామాల్లో అన్నీవసతులు కల్పించాలని,ఇక్కడఅందరూ నిరుపేదలే ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

# రాష్ట్రంలో వైసిపి పరిపాలన అంతానికి ఎక్కుపెట్టిన ప్రజాగళం నారా లోకేష్ యువ గళం

**రాష్ట్ర రాజకీయ చరిత్ర ను మార్చేసిన యువ నేత నారా లోకేష్**
**ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశా కిరణం నారా లోకేష్**
**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**



**రాయచోటి జనవరి 27 ప్రజా జ్యోతి :** చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు నేటికీ మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఐ టి డి పి నాయకులు నాగభూషణ్ రెడ్డి కసినేని మహేంద్ర నాయుడు గణేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ బాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వీట్లు పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రపై యువగళం చెరిగిపోని ముద్ర వేసిందని కూటమి చరిత్రాత్మక గెలుపుకు యువగలం నాంది పలికిందని చెప్పారు 2023వ సంవత్సరం జనవరి 27వ తేదీన కుప్పం నుండి యువగలం పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని యువ గళం పాదయాత్ర సమయంలో వైసీపీ నాయకులు పాదయాత్ర జరగకుండా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి అనేక అడ్డంకులు సృష్టించినా కూడా నా ప్రజలే నాకు ముఖ్యమని ప్రజల కోసం నా ప్రాణాలైనా త్యాగం చేస్తానని యువనేత శ్రీ నారా లోకేష్ బాబు గారు ముందుకెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారంగా ఒక్కొక్కటి పూర్తి చేసుకుంటున్న నాయకుడు శ్రీ నారా లోకేష్ బాబు గారు అని కొనియాడారు ఇచ్చిన మాట ప్రకారంగా 16,347 పోస్టులను భర్తీ చేసిన ఘనత శ్రీ నారా లోకేష్ బాబు గారికి దక్కుతుందని తెలిపారు విద్యార్థులు విద్యార్థినులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వారు బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని భావితరాలకు ఉపయోగపడాలనే లక్ష్యంగా నారా లోకేష్ బాబు గారు ముందుకు వెళ్తున్నారని చెప్పారు యువగళం పాదయాత్రలో కదం తొక్కిన యువకులకు వైసిపి అరాచక పాలనను అంతం చేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీపీ రాయ చోటి నియోజకవర్గం సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు అంజద్ ఖాన్ నరసింహనాయుడు రామచంద్ర కొండారెడ్డి హర్షద్రోఫాసాంబశివరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖలో ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జనవరి 27 ప్రజాజ్యోతి :** పామూరు మండల రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలందించిన పామూరు మండల తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ ఐ శ్రీరామ్ అజయ్ కుమార్ లను మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు పట్టు వస్త్రంతో సన్మానించి అభినందనలు తెలిపారు. రెవిన్యూ కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా స్థాయిలో తొలిసారిగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండల ప్రజలకు వివిధ సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులు తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ ఐ శ్రీరామ్ అజయ్ కుమార్ లకు జిల్లా అధికారులు వారికి ఉత్తమ పురస్కార అవార్డులు అందజేయడం హర్షించదగ్గ పరిణామం అని బైరెడ్డి, దారపనేని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకోవాలని వారివురు ఆకాంక్షించారు. అదేవిధంగా పామూరు పట్టణ వీఆర్వో మండ్ల శ్రీనివాసులు, వీఆర్ఏ మెడ బలిమి రమేష్ లను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెంలో మినీ వాటర్ ట్యాంక్!.. నిర్మాణానికి శంకుస్థాపన!..



**వి.ఆర్.పురం,జనవరి27(ప్రజాజ్యోతి) :** కన్నాయిగూడెం ప్రజల చిరకాల కోరిక దాహార్తి తీర్చేందుకు మినీ వాటర్ ట్యాశీకు ఏర్పాటు చేస్తున్నామని ఎం.పి.పి,కారం లక్ష్మి,స్పష్టం చేశారు.మంగళవారం,ఈసందర్భంగా!ఆమె మాట్లాడుతూ మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయతీ పరిధిలోగల జల జీవన్ ద్వారా కన్నాయిగూడెం 25.30 రూపాయలతో!రేఖపల్లి పంచాయతీలోని ఉమ్మడివరం 16.60 వేల రూపాయలతోప్రజలకు తాగునీటి కష్టాలనుతీర్చేందుకు కీలక అడుగు పడిందనివివరించారు.పంచాయతీ నిధులతో నిర్మించనున్న మినీ వాటర్ ట్యాంక్ పనులకు,స్థానిక సర్పంచ్ పిట్టా రామరావుతో కలిసి మంగళవారం కొబ్బరికాయ కొట్టి అధికారికంగా శంకుస్థాపన చేశామన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.వేసవికాలం దృష్ట్యా గ్రామస్తులకుతాగునీటి ఇబ్బందులు కలగకుండా!ఈమినీ వాటర్ ట్యాంక్?ను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామప్రజలు బాధ్యతగా కాపాడుకుంటూ,నీటిని వృధా చేయకుండావినియోగించుకోవాలని ఆమె కోరారు.సర్పంచ్ పిట్టా రామరావు మాట్లాడుతూ, పంచాయతీ నిధులను ప్రజాప్రయోజనాలకోసం వెచ్చిస్తున్నామని,ఈవాటర్ ట్యాంక్ అందుబాటులోకి రావడం కన్నాయిగూడెం ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందుతుందని,సూచించారు. పనులనుత్వరితగతిన పూరిచేసి ప్రజలకు అందచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి, నాయకులు సోడి.మల్లయ్య,వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు,గ్రామ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న ఆర్డీవో చంద్రమోహన్




**బద్వేల్, జనవరి 26, (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉద్యోగ బాధ్యతలలో ఉత్తమ సేవలు అందించిన బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడప జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కడప జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ అవార్డు తమ బాధ్యతలను మరింతగా పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. శాఖలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుట్టాయిగూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్--ఆటో ఢీ.. ఒకరి మృతి, పలువురికి గాయాలు**




**ఎటపాక,జనవరి 27,ప్రజాజ్యోతి:** ఎటపాక మండలం భద్రాచలం – కూనవరం ప్రధాన రహదారిపై బుట్టాయిగూడెం వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం పాలయ్యాడు.అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది .ప్రమాదం జరిగిన తీరు పోలీసులు కథనం ప్రకారం.. కూనవరం గ్రామానికి చెందిన మచ్చ నాగేశ్వరరావు (27) తన బంధువైన లావణ్యతో కలిసి న్యూ పల్సర్ బైక్?పై భద్రాచలం నుండి కూనవరం వైపు వెళ్తున్నాడు.అదే సమయంలో కూనవరం నుండి ఎనిమిది మంది ప్రయాణికులతో షేక్ రహీం (మర్రిగూడెం) అనే వ్యక్తి తన ఆటోలో భద్రాచలం వైపు వస్తున్నాడు. మధ్యాహ్నం సుమారు 12:15 గంటల సమయంలో బుట్టాయిగూడెం సమీపంలో బైక్ అతివేగంతో ఆటోను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాద తీవ్రతకు బైక్ నడుపుతున్న మచ్చ నాగేశ్వరరావు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.బైక్?పై వెనుక కూర్చున్న లావణ్యతో పాటు, ఆటోలోని ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న 108 సిబ్బంది తక్షణమే స్పందించి క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ రహీం మరియు మృతి చెందిన నాగేశ్వరరావు ఇద్దరూ దగ్గర బంధువులు కావడం గమనార్హం.ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎటపాక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్



**బద్వేల్, జనవరి 26, (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉద్యోగ బాధ్యతలలో ఉత్తమ సేవలు అందించిన మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ కు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడప జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కడప జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ అవార్డు తమ బాధ్యతలను మరింతగా పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. శాఖలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేఖపల్లిలో ఘనంగా జాతీయ ఎలక్ట్రిషన్ డే!...



**వి.ఆర్.పురం,జనవరి27(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని రేఖపల్లిలో!జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుకను మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎలక్ట్రిషన్ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్,విద్యుత్ ను కనుగొన్న మైఖేల్ ఫారడే, అలాగే జిల్లా ఎలక్ట్రిషన్స్ దైవంగా కొలిచే మోదుకొండమ్మ అమ్మవారు చిత్రప టాలను పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి,విద్యుత్ సిబ్బందికి ప్రతీకైన, నీలంజెండాను ఎగురవేశారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు సీనియర్ ఎలక్ట్రీషన్లు మాట్లాడుతూ!విద్యుత్తుమన జీవితాలలోచాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.ఇదిమనఇళ్లను వెలుగులోఉంచడానికి,ఎలక్ట్రానిక్ పరికరాలను నడపడానికి,అనేక ఇతర పనులకు ఉపయోగపడుతుందని, అటువంటి విద్యుత్ వినియోగంలో ఏమైనా అంతరాయంకలిగినా, విద్యుత్ ఉపకరణాలు రిపేర్ కు వచ్చినా! వాటిని మనంరిపేర్ చేస్తుంటామని అన్నారు.నేటి ఈసమాజంలో ఎలక్ట్రిషన్ అవసరం ఎంతో ఉందని,సూచించారు. మన ఏరియాలో గోదావరి వరదలు పోలవరంప్రాజెక్టువల్ల నూతన కట్టడాలు కట్టకపోవడంవల్ల ఎలక్ట్రిషన్ ఉపాధి కుంటుపడిందని,వాపోయారు. కొందరు ఎలక్ట్రిషన్ కు ఉపాధిలేక వ్యవసాయకూలి పనులకు కూడా వెళుతున్న పరిస్థితులు కలుగుతున్నాయని,వివరించారు. ఈతరుణంలో ఎలక్ట్రిషన్ ని ప్రభుత్వంఆదుకోవాలని,విద్యుత్ సిబ్బందికి పనిముట్లుఇచ్చి ప్రభుత్వంఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బొర్రా గంగరాజు, ముంజపు శివరావు,కడుపు దుర్గారావు,ముత్యాల శంకర్రావు,ముత్యాల రాంబాబు, నాళ్లారపు దుర్గారావు,రమేష్, కడుపు గాంధీ, బాగుల శంకర్రావు, రవితేజ,ఐపతిరావు,వెంకన్న, ప్రసాద్,రాజు,కడుపు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**కనిగిరి జనవరి 27 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, విజయవంతంగా జరిగాయి. పాఠశాల వార్షిక నివేదిక ను సమర్పించిన ప్రధానోపాధ్యాయురాలు తులసి పద్మావతి మొదటగా పాఠశాల వార్షిక నివేదిక ను సమర్పించారు. తరువాత విద్యార్థులను ఉద్దేశించి ప్రోత్సాహకరమైన ప్రసంగం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు, క్రీడా,సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని సూచించారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపండి తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ పందిటి.మోహన్ పిల్లలను ప్రతి రోజూ పాఠశాల క్రమం తప్పకుండా, ఆలస్యం లేకుండా పాఠశాల కు పంపాలని అప్పుడే వారు చదువుతో పాటుగా అన్ని రంగాలలో ముందు ఉంటారని వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న తల్లి దండ్రుల కమిటీ పందిటి చైర్మన్ మోహన్ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమ తులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

# పాలకొల్లులో అందరినీ అలరించిన హాస్యానందం

**క్షత్రియ సంక్షేమ పరిషత్, రసధుని సంయుక్త నిర్వహణ.**




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.జనవరి 27.** హాస్యం ఆరోగ్యానికి దివ్య ఔషధమని అటువంటి హాస్యాన్ని పాలకొల్లు ప్రజలకు అందించి అలరించాలన్న లక్ష్యంతో పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్, రసధుని సాహితీ సంస్థ సంయుక్తంగా పాలకొల్లు క్షత్రియ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి విచ్చేసిన ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ వారు మంచి కామెడీ స్కిట్స్ ప్రదర్శించి ప్రేక్షకులను అధ్యంతం నవ్వులలో ముంచెత్తించారు. ఈ ప్రదర్శనలలో ముత్య వెంకటసుబ్రహ్మణ్యం,జబర్దస్త్ ప్రకాష్, పుష్యమి నక్షత్ర మొదలగు వారు పాల్గొని హాస్యపు జల్లులు కురిపించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు విచ్చేసిన అతిధులకు రసధుని కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం వేదిక పైకి స్వాగతించగా రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ప్రధానవక్త గా పాల్గొన్న మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ హాస్యం యొక్క ఆవశ్యకతని దైనందిన జీవితంలో వ్యక్తుల వ్యవహారాలలోనూ, సినిమాలలోనూ, సాహిత్యంలోనూ హాస్యం ప్రధాన రసంగా భాసిల్లుతున్నదన్నారు. హాస్యం మనిషికి ఆనందాన్ని, ఉల్లాసాన్ని మానసిక వికాసాన్ని కలిగించి ఒత్తిడి నుంచి దూరం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సభలో క్షత్రియ సంక్షేమ పరిషత్, రసధుని కార్యవర్గ సభ్యులు కలిసి విశాఖపట్నం ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా క్షత్రియ సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షులు కనుమూరి వెంకట రామకృష్ణంరాజు, చేకూరి సూర్యనారాయణ రాజు, (సూరి బాబు) కార్యదర్శి డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, కాస్మో క్లబ్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, రుద్రరాజు రామరాజు, దంతులూరి నరసింహారాజు, వేగేశ్న మురళీ కృష్ణంరాజు సాంస్కృతిక కార్యక్రమాల విభాగం కన్వీనర్ వివిఎస్ఎన్ రాజు,బాబు శ్రీ,పెనుమత్స సుబ్బరాజు , వంగా నరసింహారావు,భట్టిప్రోలు సత్యనారాయణ, చిప్పాడ వామనమూర్తి,ర్యాలీ విష్ణుమూర్తి, సివివి సత్యనారాయణమూర్తి కోలాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రుద్రవరం ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు.



**రుద్రవరం జనవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షత వహించగా తహసీల్దార్ ధోనే అల్ఫ్రెడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ధోని ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. అభివృద్ధి లో దూసుకు పోతూ ఉన్నది అని అన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత విద్యా సంవత్సరంలో విద్య, క్రీడలు, సైన్స్ ప్రాజెక్టులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర రావు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న స్థానిక పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అందరం కలిసి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజినీ, నజియ మున్నీసా బేగం, ఈర్రాన్న,పాపయ్య,బషీర్ అహ్మద్, రఫీ, దివాకర్,నాగరాజు,రాజ్ కుమార్, సుప్రియ, పీ డీ శ్రీనివాసుల, కిరణ్ కుమార్, గౌతమీని, లలిత,నాగేంద్ర, వెంకట రమణ, లక్ష్మి,వీర ప్రకాష్, సిబ్బంది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళలుఅన్ని రంగాల్లో ముందుండాలి.

**ప్రతి మహిళ తన కుటుంబంలో విద్యను అభ్యసించాలి.**

**అడ్వకేట్.అవులూరి సత్యనారాయణ**



**చింతూరు జనవరి 27 ప్రజాజ్యోతి :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అందుకోసం కుటుంబ సభ్యులందరూ తమ పిల్లలను విద్యాధికులను చేయాలని, ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ పేర్కొన్నారు. పోలవరం జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో చింతూరు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దళిత మహిళా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆవులూరి సత్యనారాయణ ముఖ్య అధితిగా పాల్గొని పై విధంగా అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి అంటే ముందుగా విద్యను ప్రోత్సాహించాలని, ప్రతీ ఒక్క దళిత కుటుంబ సభ్యులు తమ పిల్లలను,తమ తమ కుటుంబ సభ్యులను విద్యను అభ్యశించేలా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళల పట్ల జరుగుచున్న అరాచకాలను అడ్డుకోవాలి అంటే మహిళ సంఘాలను ఏర్పాటు చేసుకొని ఆయా సంఘాల ద్వారా మహిళల సమస్యలను పరిష్కరించుకోవచ్చునని సూచించారు.ఈ సందర్భంగా దళిత మహిళా సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మహిళా సంఘం అధ్యక్షులుగా గొంది సుబ్బలక్ష్మి,సెక్రటరీగా మెల్లం మరియమ్మ,కోశాధికారీగా బత్తుల నాగమణి,ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మి,గౌరవ సలహాదారులుగా అలివేలు,సంఘ సభ్యులుగా దోమల కోమలి,గంట్ల నాగేశ్వరి మరియు నారా ఇంద్రలను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం నాయకులు మెల్లం నాగేంద్ర,కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్,కోశాధికారి నక్కా రజనీ కుమార్,లాడే శ్రీనివాసరావు,కట్టా వెంకటరమణ, ఉపాధ్యక్షులు గుబ్బల ఆనంద్, కుంట నుండి జయరాజు, గంగరాజు చింతూరు,వీఆర్ పురం,కూనవరం మరియు ఎటపాక మండలాల నుండి దాదాపుగా వంద మంది సభ్యులు సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థానం

**-కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**-పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఎంఈవో డి.ప్రమీల**



**బద్వేల్ జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని బద్వేలు మండల ఎంఈఓ డి.ప్రమీల పేర్కొన్నారు. మంగళవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, మనిషి మనుగడకు చదువు, సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. మార్చి మాసంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో ప్రతి విద్యార్థికి పరీక్షల కొరకు అభ్యసన అనేది అంతే అవసరం అని, అభ్యసన ద్వారానే ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారని, అభ్యసన ద్వారానే మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తద్వారానే విజయం సునాయసమవుతుందని పేర్కొన్నారు.చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన ఉండాలన్నారు. చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలని, అర్థం కాని అంశాలను గురువులతో లేదా తన తోటి మిత్రులతో అడిగి తెలుసుకొని అర్థమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల పూర్వ తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఈ సమయం విద్యార్థులకి అత్యంత విలువైన సమయమని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళికాబద్ధంగా చదువే లక్ష్యంగా పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువ ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అభ్యసన వలన ఆత్మవిశ్వాసం అమాంతం పెరిగి పరీక్ష రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. నేటి కాలంలో అవసరానికి మించి వాడుతున్న పరికరం మొబైల్ ఫోన్ అని, ఇది సమయాన్ని వృధా చేయడమే కాకుండా, చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుందని, మెదడుపై, కంటి చూపుపై ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ప్రస్తుతం పరీక్షల వరకు పక్కన పెట్టకపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డ శ్రమ వృధానే అవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, చిన్నకేశంపల్లె ఉపాధ్యాయులు రాజ్ కుమార్ రెడ్డి, కె.శివ ప్రసాద్, పి.సుబ్బరాయుడు, జి.రవీంద్రా రెడ్డి, ఎస్.గౌస్ బాషా, వై.రామ మోహన్, సి.వి.రమణయ్య, పీరాన్ సాహెబ్, అషరఫున్నీసా, ఎస్.శోభారాణి, సి.హెచ్.సాగర్, జి.అరుణ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ రాజేశ్వరి, గ్రామ పెద్దలు జయరామి రెడ్డి, రామచంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**బద్వేల్ జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె పాఠశాల పూర్వ తెలుగు ఉపాధ్యాయుడు మాదన విజయకుమార్ ఆ పాఠశా లలో నిర్వహించిన వీడ్కోలు సభలో 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. మాదన విజయకుమార్ చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తూ గత జూన్ మాసంలో జరిగిన బదిలీలలో మండల పరిధిలోని రాజుపాలెం ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకునే విధంగా వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని, అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుంటూ పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ విద్యా సామాగ్రిని అందజేస్తూ విద్యార్థులకు స్ఫూర్తి నింపుతుండడం పట్ల వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి పెంచలయ్య అభినందించారు.


# పాలకొల్లు లో ఘనంగా జరిగిన శ్రీ కృష్ణదేవ రాయులు జయంతి వేడుకలు.

**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 27. :** శ్రీ కృష్ణ దేవరాయసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం ఆధ్వర్యంలోపాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ లో వున్న "రాయలు " విగ్రహం వద్ద మంగళవారం శ్రీ కృష్ణదేవ రాయులు వారి555 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాయల అభిమానులు,సకల కళా సాహిత్యాభి మానులు, వివిధ రాజకీయనాయకులు తెలుగు భాష గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన శ్రీ కృష్ణ దేవ రాయలకు పూలమాలలు వేసి ఘన నివాళులుతో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం శ్రీ కృష్ణ దేవ రాయల జయంతి వర్ధంతి లను అధికారికం గా నిర్వహించాలని అందుకు భాగస్వామ్య పార్టీలు, ప్రతిపక్షపార్టీలు సహకరించాలని కళా కారులు, సాహితీ వేత్తలు తెలుగు బాషాభిమానుల తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. జనసేన పార్టీ నియోజక ఇంచార్జ్ బో నం చినబాబు, రైల్వే బోర్డు మెంబెర్ జక్కంపూడి కుమార్, బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు,ప్రతిపక్ష పార్టీ నియోజక వర్గ నాయకులు అడబాల వెంకట రమణ,ముచ్చర్ల శ్రీరామ్‌లుస యుక్తంగా ఈ విషయాలను మంత్రివర్యుల నిమ్మల రామా నాయుడు సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో...వంగా నరసింహరావు, కానూరి జి బాబుజక్కంపూడి మదన్, చెరుకూరి శ్రీనివాస్, రాయి సూరిబాబు, గుండు మోగుల వీరాస్వామి, ఇనుకొండ శేషాద్రి, జి ఎస్ ఎన్ మూర్తి, చుండూరి రంగయ్య నాయుడు, బళ్ళ లక్ష్మణరావు, బ్యాంకు బాబు, మద్దాల ముత్తాజీ రావు, చవాకుల నరేష్ బాబు, మండేల పణినాథ్,నేదునూరి నరసింహరావు,యామన రామ కృష్ణ, మెట్ల ఆంజనేయులు, మంగిన సాయి, మామిడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవలో అలసత్వం వద్దు: కలెక్టర్

**బాపట్ల జనవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజలకు అందాల్సిన సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు. మంగళవారం యద్దనపూడి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పూర్తిగా దెబ్బతిన్న ఫర్నిచర్ ను గదుల్లో నిరుపయోగంగా ఉంచడంపై ప్రశ్నించారు. కొన్ని గదుల్లో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, పనికిరాని వస్తువులు, చెత్త ఉండడం, కనీస వసతులు లేకపోవడంపై అధికారులను నిలదీశారు. మీ ఇంటిని ఇలానే ఉంచుకుంటారా? ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ప్రజలకు ఎలా సేవలందిస్తారు? అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. జనరేటర్ ఉండి కూడా మరమ్మతులు చేయించుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు .కార్యాలయంలో ఉద్యోగుల హాజరు వివరాలు, విధుల కేటాయింపులపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి సీటు వద్దకు వెళ్లి ఎవరు ఏ పని నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. వెబ్? ల్యాండ్ ద్వారా భూముల విభజన, యజమానుల పేర్ల మార్పులపై నమోదైన దరఖాస్తులను పరిశీలించారు. వెబ్‌ల్యాండ్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజల అసంతృప్తి 60 శాతం ఉండగా, సంతృప్తి స్థాయి కేవలం 40 శాతమే ఉండడంపై వివరణ కోరారు. ఆర్?ఓఆర్ అడంగల్ సేవల్లో బాపట్ల జిల్లా చివరి స్థానంలో ఉండడం ఆందోళనకరమన్నారు.గత నెలలో ఆన్?లైన్?లో నమోదైన సర్వే నంబర్ 243లోని 11.50 ఎకరాల భూమి విభజన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. వెబ్?ల్యాండ్?లో 1,055, 1,056 కింద నమోదైన భూమి విషయంలో క్షేత్రస్థాయి విచారణ చేయకుండా, దరఖాస్తుదారుని సంప్ర దించకుండా ఎలా నమోదు చేశారని అధికారులను ప్రశ్నించారు. తహసిల్దార్ కె. రవికుమార్, ఉప తహసిల్దార్, ఆర్?ఐలు క్షేత్రస్థాయి విచారణ లేకుండా సంతకాలు చేయడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతి విధుల్లో నిర్లక్ష్యం వహించడంపై మందలించారు. ఐవీఆర్ఎస్?లో ఎన్ని ప్రశ్నలు ఉంటాయో కూడా తెలియకుండానే పని చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఆర్ఓ కోటేశ్వరరావుతో ఫోన్?లో మాట్లాడి నిబంధనల ప్రకారం సంతకాలు చేయకపోవడంపై హెచ్చరించారు.సంబంధిత దరఖాస్తుదారుడు యద్దనపూడి మండలం యద్దన్నపూడి గ్రామానికి చెందిన యడ్లపల్లి వీరాంజనేయులుతో కలెక్టర్ ఫోన్?లో మాట్లాడి దరఖాస్తు ప్రక్రియ, ఖర్చులు, సంప్రదించిన వ్యక్తుల వివరాలను తెలుసుకున్నారు.రెవెన్యూ అధికారులు, సిబ్బంది తమ పనితీరును వెంటనే మార్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 15 రోజుల్లో విధులపై పూర్తి అవగాహన పెంచుకొని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, లేకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిబద్ధతతో పని చేయాలని ఆయన సూచించారు.



## ఏపీ రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పి కూటమి పార్టీలను గెలుపు బాట పట్టించిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు

### ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, కసినేని మహేందర్ నాయుడు




**రాయచోటి జనవరి 27 ప్రజా జ్యోతి :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువగలశీ పాదయాత్రకు మూడు సంవత్సరాలు కార్యక్రమంలో భాగంగా భారీ కేక్ కట్ చేసి, బాణ సంచాలతో ఘనంగా ఐటీడీపీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నారా లోకేష్ గారు యువగలం పాదయాత్ర ద్వారా ప్రజలను రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించి, రామరాజ్యం స్థాపించడానికి ముఖ్య పాత్ర పోషించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఐటిడిపి అధ్యక్షులు రామ్మోహన్, శ్రీహరి నాయుడు,గణేష్, బోనాల ధన, రామయ్య, మధుబాబు , నరసింహా నాయుడు, గాజుల ఖాదర్ భాష, కొండ, సాంబ శివ,రామాంజనేయులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ విషప్రచారంపై చర్యలు తీసుకోవాలి

### కూనవరం పోలీస్ స్టేషన్‌లో టీడీపీ బూత్ ఇంచార్జుల ఫిర్యాదు




**కూనవరం,జనవరి 27 (ప్రజాజ్యోతి):** ప్రజల తీర్పుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా కించపరుస్తూ, నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ విషప్రచారానికి పాల్పడుతున్న కొక్కెరపాటి రవీంద్రపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జులు కూనవరం పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ,రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలనే దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులు కావాలనే కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రజాసంక్షేమం, అభివృద్ధి,శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం ప్రజల తీర్పును అవమానించడమేనని స్పష్టం చేశారు.కొక్కెరపాటి రవీంద్ర వాట్సాప్ గ్రూపులు,ఫేస్?బుక్ వంటి సో షల్ మీడియా వేదికల ద్వారా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ విమర్శల పరిమితులను దాటి, ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉండటంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలి గించే స్థాయికి చేరుకున్నాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఇటువంటి బాధ్యతారహిత వ్యాఖ్యలను వెంటనే నిలిపివేయకపోతే ప్రజలు తగిన రీతిలో ప్రతిఘటిస్తారని హెచ్చరిం చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పరిస్థితి తలెత్తకుండా, కొక్కెరపాటి రవీంద్రపై చట్టపరమైన చర్య లు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి రాజకీయ విషప్రచారాలకు తావు లేకుండా చర్యలు చేప ట్టాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ బూత్ ఇంచార్జులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో ప్రమాదకర వృక్షం తొలగింపు

### ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు,గ్రామస్తులు..

### పంచాయతీ సిబ్బందికి అభినందనల జల్లు




**కూనవరం,జనవరి 27(ప్రజాజ్యోతి):** కూనవరం మండల పరిధి లోని జిన్నెలగూడెం గ్రామస్తులకు, పాఠశాల విద్యార్థులకు గత కొంతకాలంగా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న భారీ ఎండిన వృక్షాన్ని ఎట్టకేలకు పంచాయతీ సిబ్బంది తొలగించారు.చినార్కూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న ఈ భారీ చెట్టు తొలగింపుతో పెను ప్రమాదం తప్పినట్లయింది.దాదాపు మూడు దశాబ్దాలుగా పాఠశాల ఆవరణలో నీడను అందించిన ఈ భారీ వృక్షం, మూడేళ్ల క్రితం కొమ్మలు నరికివేయడంతో పూర్తిగా ఎండిపోయింది. దీనికి తోడు, ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు చెట్టుకు నిప్పు పెట్టడంతో వేర్లు, మొదలు భాగం పూర్తిగా కాలిపోయాయి.దీంతో చెట్టు పట్టు కోల్పోయి, ఎప్పుడు ఎవరి మీద పడుతుందో తెలియని స్థితిలో అత్యంత ప్రమాదకరంగా మారింది.పాఠశాల సమయాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనకు గురయ్యేవారు.ఈ గంభీర పరిస్థితిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కన్నారావు, పంచాయతీ సర్పంచ్ అభిరామ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్, వెంటనే పంచాయతీ కార్యదర్శితో (సెక్రటరీ) చర్చించి, యుద్ధ ప్రాతిపదికన చెట్టును తొలగించాలని ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది సాయంతో ఎంతో చాకచక్యంగా ఆ భారీ వృక్షాన్ని నేలమట్టం చేశారు.విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిన వృక్షాన్ని తొలగించి, ఆందోళనను దూరం చేసిన సర్పంచ్ అభిరామ్, కార్యదర్శి మరియు పంచాయతీ సిబ్బందికి పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు జిన్నెలగూడెం గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విషహారం తిని మతి స్థిమితం లేని వ్యక్తి మృతి.

### కుటుంబం లో నలుగురు పిల్లలు

### మరో కుటుంబంలో ఇద్దరికీ అస్వస్థత

### భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స లు

**చింతూరు జనవరి 27 ప్రజాజ్యోతి :** పోలవరం జిల్లా చింతూరు మండలంలోని ఇరకంపేట గ్రామంలో గత రాత్రి మతిస్థిమితం లేని మడకం కోసయ్య అనే వ్యక్తి తినే అన్నం లో పురుగు మందు కలిపి అన్నం తిన్నాడు. అతని కి తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో హుటాహుటిన గత రాత్రి ఏడుగు రాళ్లపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయం ఇలా ఉండగా మృతి చెందిన కోసయ్య మిగిలిన అదే అన్నం లో కూడా విషం కలపటంతో కుటుంబంలో విషయం తెలియని కోసయ్య చెల్లి అయితమ్మ(43), ఆమె కుమార్తె లక్ష్మి(8), మృతిచెందిన కొసయ్య నలుగురు పిల్లలు స్వప్న(7) సంజన(6), మరియమ్మ(5) మాధురి(2) విషయం తెలియని వీరంతా విషం కలిపిన అన్నం తిన్నారు. అర్ధరాత్రి వీరందరికీ అస్వస్థత కలగటంతో ప్రథమంగా ఏడుగురాళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు నిర్వహించిన అనంతరం భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భద్రాచలంలో వైద్యుల పర్యవేక్షణలో వారికి రాత్రి నుండి చికిత్స లు నిర్వహించటంతో మృత్యువును జయించారు. ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ విషయమై చింతూరు సిఐ గోపాలకృష్ణ పర్యవేక్షణలో ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## భట్రాజుల కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి 47వ జాతర మహోత్సవాలు





**కాకినాడ జిల్లా జనవరి 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి 47వ జాతర మహోత్సవాలు వివిధ రకాల సాం స్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండు గ గా జరుగుతున్నాయి.ఆఖరి రోజు బుధ వారం శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి భారీ ఊరేగింపు (సాగనంపే) కార్యక్రమం కేరళ వాయిద్యాలతో,పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే 5 రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు సహకరించిన గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియచేశారు.ఈ మహిమ గల శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం,భట్రాజుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల ఫకీర్ రాజులతో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వీరికి ఆలయ కమిటీ సభ్యులు కంఠంస్ఫూర్తి సత్తిపండు, రాజబాబు,బుజ్జి,సత్తిరాజు, వీరవెంకట,హరిబాబు,శ్రీనివాసరాజు, జనపనేని చెలంరాజు తదిత రులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగానిర్వహిస్తున్న భట్రాజులకుటుంబీకులను పలువురు అభినందించారు.

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన కాపు సంఘం నాయకులు



**ఆళ్లగడ్డ జనవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా కాపు సామాజిక వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆళ్లగడ్డలో కాపు భవనం కావాలంటూ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కచ్చితంగా త్వరలోనే కాపు భవనం నిర్మించేలాగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు రూ.4 లక్షల ఆర్థిక చేయూత

### చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్



**గుంటూరు జనవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గుంటూరు జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మరణించిన పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబాలకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ మానవతా దృక్పథంతో ఆర్థిక చేయూత అందజేశారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున మొత్తం నాలుగు లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎస్పీ గారు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజల రక్షణే లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది సేవలు మరువలేనివని, వారి త్యాగాన్ని గుర్తుచేసుకుంటూ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు.

**ఆర్థిక చేయూత అందుకున్న కుటుంబాలు:**

టి. వెంకటరావు (ఎస్ఐ -- 1547) -- ది.17-11-2025

ఎల్. రవీంద్రబాబు (ఏఎస్ఐ -- 643) -- ది.20-08-2025

ఎం. బ్రహ్మ నాయుడు (ఏఎస్ఐ -- 243) -- ది.25-10-2025

ఎస్. రవీంద్ర సింగ్ (ఏఆర్ఎస్ఐ -- 9504) -- ది.13-12-2025

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ కార్యదర్శి, లాలాపేట సీఐ శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి, రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, కోశాధికారి హుస్సేన్, అసోసియేషన్ సభ్యులు మైలా సాంబశివరావు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ మారెప్ప మృతి.

### నివాళులుర్పించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు జనవరి 27(ప్రజాజ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల పరిధిలో ని తిమ్మాపురం గ్రామంలో రిటైర్డ్ టీచర్ మారెప్ప వయసు రిత్యా సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి తిమ్మాపురం గ్రామంలోని మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చు తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా భాష, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు మారుతి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అయ్యా కూడేరు సిఐ న్యాయం ఒకరిది అయితే ఒకరిపై ఫ్ ఐ ర్ ఒకరిపైన




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** కూడేరు సి ఐ రాజు కూడేరు మండలం మరుట్ల 2 వ కాలానికి చెందిన ఏకిల శ్రీనివాసులు భార్య ఏకిల పుష్పలత ఎకీల రామాంజనేయులు పైరాలసిస్ పేసెంట్ అని చూడకుండా సర్ ఎకిల శ్రీనివాసులు అనంతపురం జిల్లా ఎస్పీ ఆఫీస్ కు వెళ్లి నాకు మా భార్యతో మా మామ తో ప్రాణహాని ఉందని రిపోర్టులు చూపించి మాట్లాడి కెప్లైంట్ ఇచ్చిన కూడా నా పైన కేసు కట్టి ఫ్ ఐ ర్ ను నమోదు చేశాడు ఇందులో ఒక టీడీపీ నాయకుని హస్తం ఉందని తెలిపారు.కావున ఈ విషయాన్ని డిజిపి దృష్టికి మరియు ఐ జీ తీసుకెళ్తానని తెలిపారు.ఈ విషయం ను డిజిటల్ బుక్ లో అప్లోడ్ చేశాను అని తెలియచేశారు.

## గ్రామస్థాయి నుండి జిల్లా సాధన ఉద్యమాన్ని నిర్మిస్తాం

### జిల్లా సాధన జేఏసీ నాయకుల ప్రతిజ్ఞ



**రాయచోటి 27 జనవరి 2026 ప్రజా జ్యోతి :** 14 మండలాల కేంద్రంగా రాయచోటి జిల్లాను సాధించడానికి గ్రామస్థాయి నుండి ఉద్యమాన్ని నిర్మిస్తామని రాయచోటి జిల్లా సాధన జేఏసీ నాయకులు ప్రకటించారు. రాయచోటిలోని ఒక ప్రైవేటు హోటల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో జేఏసీ నాయకుల సమావేశం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ అధ్యక్షులు టి ఈశ్వర్ మాట్లాడుతూ రాయచోటి జిల్లా సాధన కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని నిర్మించాలని నాయకులందరికీ సూచించారు. ప్రతి మండలంలో కూడా అన్ని కుల రాజకీయ పార్టీలను ప్రజాస్వామ్యవాదులను విద్యార్థి ఉపాధ్యాయ నాయకులందరినీ కలిపి ప్రతి మండలంలో మండల స్థాయి జేఏసీని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో పాల్గొన్న జేఏసీ నాయకులు తమకు జేఏసీ అప్పగించిన బాధ్యతలను జిల్లా వచ్చేవరకు పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు ఉపాధ్యక్షులు న్యాయవాది రెడ్డయ్య రమేష్ వి. శ్రీనివాసులు జీవానందం ఆనంద్ కుమార్ ఖాదర్ భాషా నాగ ముని విశ్వనాథ నాయక్ నిరంజన్ జగదీష్ శంకర్ నాయక్ చెన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో కల్తీ వంట నూనె గుట్టురట్టు చేసిన ప్రత్తిపాడు పోలీసులు

### --చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న ఎస్సై లక్ష్మీకాంతంను అభినందించిన ఉన్నతాధికారులు



**కాకినాడ జిల్లా జనవరి 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శివారున అక్రమంగా తయారీ చేస్తున్న కల్తీ వంట నూనె తయారీ కేంద్రంపై ప్రత్తిపాడు పోలీసులు దాడులు నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలతో పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు,సిఐ బిఎస్ అప్పారావు పర్యవేక్షణలో ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో కల్తీ వంట నూనె తయారీకి పాల్పడుతున్న నిందితుని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 75 కల్తీ నూనె డబ్బాలను,తయారీకి ఉపయోగిస్తున్న 4 క్రూడాయిల్ డబ్బాలు,తయారీకి ఉపయోగిస్తున్న పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఎఫ్ కె పాలెం గ్రామానికి చెందిన బండారు ఫణి ప్రసాద్,ధర్మవరం శివారున జంతువుల కొవ్వు,క్రూడ్ ఆయిల్ కలిపి మరగబెట్టి కల్తీ వంట నూనె తయారు చేసి,ఇచ్ఛాపురంకి చెందిన వెంకటేశ్వర ట్రేడర్స్,యజమాని సంతోషి శ్రీనివాస్ దాస్,రాజమండ్రికి చెందిన యండి ఇర్ఫాన్ లతో ఒప్పందం కుదుర్చుకొని గత నాలుగు నెలలుగా ఆప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు.నిందితుడితో పాటు మరో 8మంది ఈ అక్రమ దందాలో కొనసాగుతున్నారని వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.నిందితుడిని రిమాండ్ కు తరలిస్తామని అన్నారు.ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావు సూచనలతో అక్రమ కల్తీ వ్యాపార దందాను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై లక్ష్మీకాంతం మరియు సిబ్బందిని డిఎస్పి శ్రీహరి రాజు అభినందించారు.ప్రజలు నకిలీ పదార్థాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.అక్రమ వ్యాపారాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## విశ్రాంతి ఆర్మీ సైనికుడు రామ చంద్రుడు మృతి



**దువ్వూరు,జనవరి 27 (ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల వ్యాప్తంగా సుపరిచితులు, మంచి వ్యక్తి మిలిటరీ రామచంద్రుడు మంగళవారం ఆకస్మికంగా చనిపోయారు.షుగర్ తో ఇబ్బంది పడుతున్న రామచంద్రుడు నంద్యాల ప్రవేట్ హాస్పిటల్ లో 27 వ తేది రాత్రి చేరారు.పరిస్థితి విషమించటంతో మంగళవారం ఆకస్మికంగా మరణించారు.నేడు అంత్యక్రియలు జరగతున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## కమ్మూరులో గ్రామీణ క్రీడలకు అనూహ్య స్పందన

### రైతు టివి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :కూడేరు, జనవరి 26:** మండలంలోని కమ్మూరు గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం నిర్వహించిన గ్రామీణ క్రీడల పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. రైతు టివి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా పోటీలకు గ్రామంలోని రైతులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు.మహిళల కోసం మ్యూజికల్ చైర్, మ్యాచింగ్ గేమ్?లను నిర్వహించగా, పురుషుల కోసం సంప్రదాయ గ్రామీణ క్రీడ అయిన ఇరుసులు ఎత్తే పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎర్రిస్వామి మొదటి బహుమతిని, రాజశేఖర్ రెండవ బహుమతిని, అంజినేయులు మూడవ బహుమతిని గెలుచుకున్నారు.రైతు



టివి చైర్మన్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజేతలకు, పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు వ్యవసాయ పనిముట్లను బహుమతులుగా అందించడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుమన్ టివి జిల్లా ఇన్?ఛార్జ్ కంచెం ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామీణ క్రీడలు, సంప్రదాయాలను కాపాడే దిశగా రైతు టివి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆయన అన్నారు. గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రైతులకు ఉల్లాసం కలుగుతుందని, సమాజంలో ఐక్యత, సహృద్భావం పెరుగుతాయని తెలిపారు.అలాగే మాజీ జెడ్పిటిసి రామచంద్ర మాట్లాడుతూ అంతరించి పోతున్న గ్రామీణ కళలు, క్రీడలను ప్రోత్సహించేందుకు రైతు టివి తీసుకుంటున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ క్రీడా పోటీలు గణతంత్ర దినోత్సవానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి.

## కంది విత్తనాల కొనుగోలు ప్రారంభం

### రైతులకు రూ.8000 మద్దతు ధర




**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 27: మడకశిర ఇన్చార్జ్ :** అమరాపురం మండల పరిధిలోని రైతుల నుంచి కంది విత్తనాలను కనీస మద్దతు ధర రూ.8000 క్వింటాల్?కు కొనుగోలు చేస్తున్నట్లు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎన్. గణేష్ తెలిపారు. ఈ కొనుగోళ్లు ఏపీ మార్క్?ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా కొనుగోలు కేంద్రం ద్వారా నిర్వహించబడనున్నాయని ఆయన పేర్కొన్నారు.రైతులు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, పంట పాస్?బుక్, రైతు నమోదు వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. "మీ సచివాలయంలో క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి" అని మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్. గణేష్ స్పష్టం చేశారు.కొనుగోలు ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కంది విత్తనాలకే ప్రాధాన్యతనిస్తామని, తేమ శాతం ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండాలని, ఇతర నాణ్యత ప్రమాణాలు కూడా తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని ఆయన వివరించారు.రైతులు మరిన్ని వివరాల కోసం తమ గ్రామానికి సమీపంలోని రైతు సేవా కేంద్ర అధికారులను సంప్రదించవచ్చని సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాల ధరను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు."రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎన్. గణేష్ పిలుపునిచ్చారు.

## మార్కెట్ లో పార్కింగ్, గేట్ ఫీజుల అక్రమ వసూళ్లపై విచారణ జరపాలి - బిజేపి



**జనవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు తాత్కాలిక కూరగాయల మార్కెట్ లో మార్కెట్ లో పార్కింగ్, గేట్ ఫీజుల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లపై విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ కడప జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి, బీజేపీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు పాలెం కిరణ్ కుమార్ కోరారు. ఈ విషయమై సామాన్య ప్రజల ప్రయోజనం కోసం ప్రొద్దటూరు మార్కెట్ లో పార్కింగ్, గేట్ ఫీజుల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లు, ప్రజలపై వేధింపులపై తక్షణ విచారణ కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డికి పిర్యాదు లేఖను అందించారు. పిర్యాదు లేఖను స్వీకరించి వెంటనే ఎమ్మెల్యే మునిసిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి పరిష్కరించమని ఆదేశించారు. తదుపరి వెంటనే ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ తో చర్చలు జరిపి వెంటనే గేట్ టికెట్ ను రద్దు చేసి, పార్కింగ్ టికెట్ ని మాత్రమే తీసుకునేలా హామీ ఇచ్చారు. మరియు పార్కింగ్ సదుపాయాలు, సెక్యూరిటీ విధానాలు, మరుగుదొడ్ల సమస్యను కూడా పరిష్కరిస్తామని వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దే ప్రధాన ఆయుధం విద్య

- ప్రతీ ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి
- కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తుంది
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్





**పొందూరు , జ్యోతి న్యూస్:** విద్యయే విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దే ప్రధాన ఆయుధమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థి తమలో ఉన్న ప్రతిభను గుర్తించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతీ ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చదివితేనే మంచి ఉద్యోగం ,సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తుందని ,ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు ,నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నతస్థానంలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , ప్రధాన ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య శిబిరం, అవగాహనా కార్యక్రమం




**దువ్వూరు, జనవరి 27 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో మంగళవారం ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్యం మరియు అవగాహన కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవరచుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పూర్తి మద్దతు తెలిపారు.అలాగే నెలటూరు టిడిపి నాయకులు రవీంద్ర రెడ్డి ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు చీపుర్లు, డస్ట్?బిన్లు, ఇంటి శుభ్రతకు అవసరమైన శుభ్రపరిచే ఫినాయిల్, బాత్రూమ్ యాసిడ్ తదితర పారిశుధ్య సామగ్రిని పంపిణీ చేశారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక రోగాలను నివారించవచ్చని నిర్వాహకులు వివరించారు.ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామస్థులలో మంచి స్పందనను పొందింది.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ తరుపున డైరెక్టర్ వికాస్ బాలరాజు , కోఆర్డినేటర్ కే బంగారు బాబు , కోఆర్డినేటర్ ఎస్ రామకృష్ణ,వైద్యాధికారి డాక్టర్. కే ఆర్ ప్రభంజన్ గారు,ఫార్మసిస్ట్ మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ దీప్తి, గౌస్,వెహికల్ ఆపరేటర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన రాజుపాలెం పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నంద్యాల





**జనవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మన ఊరు - మన రాజుపాలెం పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రజా అవసరాల సేకరణ,ఆర్థిక మరియు ఆర్థికేతర అవసరాల వర్గీకరణ తదితర అంశాలపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి రాజుపాలెం మండలం అభివృద్ధి దిశగా ముందడుగు వేసిన రాజుపాలెం మండల అభివృద్ధి అధికారి రామనాథ్ రెడ్డి.

## మహాత్మా గాంధీ సందేశ యాత్రకు మడకశిరలో శుభారంభం



**మడకశిర, జనవరి 27 (ప్రజా జ్యోతి): మడకశిర ఇన్చార్జ్ :** మహాత్మా గాంధీ సిద్ధాంతాలైన శాంతి, సత్యం, సోదరభావం వంటి విలువలను సమాజానికి చాటిచెప్పేం దుకు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో "మహాత్మా గాంధీ సందేశ యాత్ర" పేరుతో మూడు రోజుల పాదయాత్రను చేపట్టనున్నారు.ఈ యాత్ర జనవరి 28వ తేదీ ఉదయం 9 గంటలకు నీలకంఠాపురం నుంచి ప్రారంభమై, హిందూపురం వరకు కొనసాగనుంది. జనవరి 28, 29, 30 తేదీల్లో జరిగే ఈ యాత్ర పూర్తిగా రాజకీయాలకు అతీతంగా, గాంధీజీ సిద్ధాంతాల ప్రచారానికి, సామాజిక హితానికి అంకితమై ఉంటుంది.ఈ సందర్భంగా డా. రఘువీరారెడ్డి మాట్లాడుతూ -- "నేటి కాలంలో దేశ సమగ్రతకు గాంధీజీ మార్గదర్శనం అత్యంత అవసరం. యువతలో శాంతియుత పోరాట పద్ధతుల పట్ల అవగాహన పెంచేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.

## ఫిబ్రవరి 14,15 తేదీల్లో హిందీ లోయర్,హయ్యర్ పరీక్షలు



**ఎటపాక,జనవరి 27,ప్రజాజ్యోతి:** దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో నిర్వహించే హిందీ లోయర్,హయ్యర్ పరీక్షల తేదీలు ఖరారయ్యాయి.ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రచార సభ కమిటీ సభ్యుడు,సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు రవి నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే పరీక్ష ఫీజు చెల్లించిన 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు అర్హులని ఆయన స్పష్టం చేశారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యక్ష పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ,పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదివి పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం సంబంధిత పాఠశాలల హిందీ ఉపాధ్యాయులను సంప్రదించాలని ఆయన కోరారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత..!!

**జి.కొండూరు:( జనవరి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి. నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**!..కొండపల్లిలో..!**

విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , పర్యాటక, అటవీ, పురావస్తు శాఖల అధికారులతో కలసి ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడులో అటవీశాఖ నగరవనాన్ని, పురావస్తు శాఖ పరిధిలోని కొండపల్లి ఖిల్లాను, ఇబ్రహీంపట్నంలో కృష్ణా గోదావరి నదుల కలయిక అయిన పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ...నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అతి సమీపంలో ఉన్న కొండపల్లి, ఇబ్రహీంపట్నం ఏరియాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేసున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.అలాగే అటవీ పర్యాటకానికి ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కువ మందిని ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. విజయవాడ నగరానికి, రాజధాని అమరావతికి దగ్గరగా ఉండడంతో దీని అభివృద్ధి కీలకంగా మారిందన్నారు. పశ్చిమ బైపాస్? అందుబాటులోకి రావడంతో అమరావతి నుంచి కూడా ఎక్కువ మంది సందర్శించే అవకాశం ఉందన్నారు. మూలపాడు నుంచి అమరావతికి ఐకానిక్? వంతెన నిర్మాణంతో దీనికి మరింత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. బటర్ ఫ్లై పార్కులో పచ్చని చెట్ల నడుమ, పక్షుల సంచారంతో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జిప్ లైన్, ట్రెక్కింగ్ తో ప్రజలు ఇక్కడికి వచ్చి మంచి అనుభూతిని పొందుతున్నారని అన్నారు. అలాగే పిల్లలు ఆడుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారన్నారు. త్వరలోనే జంగిల్ సఫారీ, బర్డ్? వరల్డ్?, మరిన్ని ట్రెక్కింగ్ పాయింట్స్? అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇక్కడ దాదాపు 300 హెక్టార్లలో అటవీశాఖ భూమి ఉందన్నారు. ఇందులో జూ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు వెల్లడించారు.కొండపల్లి ఖిల్లాపై ఉన్న కోటలో చారిత్రక విశేషాలు మాత్రం ఇప్పటికీ పదిలంగా ఉన్నాయన్నారు. అలనాటి ప్రాభవం కళ్లముందు కదలాడుతూనే ఉందన్నారు. తెలుగునాట పేరొందిన చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో కొండపల్లి కోట ముందువరుసలో ఉంటుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కొండపల్లి ఖిల్లా పూర్తిగా శిథిలావస్థకు చేరగా కూటమి ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి పైగా శ్రమించి కొండపల్లి కోటకు మరమ్మతులు చేసి మళ్లీ ప్రాణం పోశారన్నారు. హైదరాబాద్? గోల్కొండ తరహాలో కోట గోడలపై లేజర్? షో, త్రీడీ ప్రొజెక్షన్? మ్యాపింగ్? ను పునరుద్ధరణ చేసున్నట్లు పేర్కొన్నారు. రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు అభివృద్ధి చేస్తే పర్యాటకంగా కొండపల్లి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఆదిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కొండపల్లి నుంచి కాలిబాట అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు.అలాగే కృష్ణ, గోదావరి నదులు సంగమించే ఇబ్రహీంపట్నంలోని పెర్రి ఎగువ ప్రాంతమైన 'పవిత్ర సంగమం'ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గత కృష్ణా పుష్కరాలను పురస్కరించుకుని ఇక్కడ రివర్? ఫ్రంట్? ఘాట్లను నిర్మించారన్నారు. అప్పట్లో ఇక్కడ కృష్ణా హారతులు చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులు వచ్చేవారన్నారు. పర్యాటకుల కోసం బోటింగ్? పాయింట్?ను ఏర్పాటు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి విధ్వంసంతో పాటే పవిత్ర సంగమాన్ని కూడా నిర్వీర్యం చేశారన్నారు. దీనికి కూడా పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధికి విజన్ 2047 డాక్యుమెంట్లో కూడా ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ఈ విషయాలు అన్నింటినీ సీఎం చంద్రబాబు గదృష్టికి తీసుకెళ్తామని అన్నారు. యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా కేకును కట్ చేశారు.



**!.. గొల్లపూడి లో..!**

గొల్లపూడిలో వాసవీ ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్?లోని ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాతంతో ప్రారంభమైన కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. మంగళవారం నిర్వహించిన పుష్పయాగం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ స్వామి వారి కృపతో అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు.

**..!కీర్తిరాయునిగూడెంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన...!!**

మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెం గ్రామంలో రూ.25 లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. అలాగే యువగళం పాదయాత్ర మూడేళ్ళు పూర్తి అయిన సందర్భంగా మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కేకు కటింగ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ...ఎన్డీఏ కూటమి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో దూసుకెళ్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.అలాగే బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదిశగా సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా సమాజంలోని పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు పనిచేసి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.అలాగే పల్లెపండుగ 2.0తో గ్రామాల్లో విస్తృతస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులు, దార్శనికులు సీఎం చంద్రబాబు సారథ్యం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ కృషితో నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) , వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి పాలనలో జిల్లా అభివృద్ధి పూర్తిగా శూన్యం

- ప్రజల నిధులను దోపిడీ చేయడమే లక్ష్యంగా సాగిన పరిపాలన
- జిల్లా పరిషత్ నిధులు , సంక్షేమ పథకాల అమలులో గతంలో చోటుచేసుకున్న తీవ్ర అవకతవకలు
- కాగితాలకే పరిమితమైన అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్




**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** గత వైఎస్సార్సీపీ పాలనలో జిల్లా అభివృద్ధి పూర్తిగా శూన్యమైందని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంఘాల సమావేశం , బడ్జెట్ సమావేశంలో కూన రవికుమార్ గత వైసిపి ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.గత వైకాపా పాలనలో హౌసింగ్ మరియు పెన్షన్స్ తో పాటు మిగిలిన అన్ని విభాగాలలో అవినీతి చేశారని ,కక్షపూరిత ప్రభుత్వం నడిపారని పార్టీ పేరుతో నిజమైన లబ్ధిదారులకు అభివృద్ధి ఫలాలు అందచేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జిల్లా అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని, ప్రజల నిధులను దోపిడీ చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగిందని ఆరోపించారు. జిల్లా పరిషత్ నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా సంఘాల నిధుల వినియో గంలో పారదర్శకత లేకపో వడం, అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కావడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, రాబోయే రోజుల్లో జిల్లా పరిషత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని రవికుమార్ తెలిపారు.ఈ సమావేశంలో నరసన్నపేట ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి ,జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజయ ,జిల్లా పరిషత్ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు, జెడ్పీ సి.ఈ.ఓ అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రెస్ మీట్ కార్యక్రమం



**ఆళ్లగడ్డ జనవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** మంత్రి నారా లోకేష్ అన్న పాదయాత్ర చేసి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తి అవడం జరిగింది.226 రోజులు పాదయాత్ర 30,132 కిలోమీటర్లు 97 నియోజకవర్గాలు పాదయాత్ర చేయగా అందులో 90 నియోజకవర్గాలు గెలవడం అనేది వైసీపీ నాయకులు ఓర్వలేకపోయారు.లోకేష్ అన్న పాదయాత్ర మొదలుపెట్టాక మధ్యలోనే వదిలేస్తాడు ఎక్కడ పాదయాత్ర చేస్తాడు అంటూ వైసీపీ నాయకులు ట్రోల్ చేయడం జరిగిందని, అవన్నీ పక్కనపెట్టి ప్రజల కోసం ఆయన ఎండను వానను పక్కనపెట్టి రాయలసీమ నంద్యాల కర్నూల్ జిల్లా లో 123 రోజుల పాటు పాదయాత్ర చేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.నంద్యాలలో సీఎం చంద్రబాబు నాయుడు ను అనవసరంగా అరెస్టు చేసి టిడిపి నాయకులను ఎంతో ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని అందువల్ల నే వైసీపీకి 11 సీట్లు పరిమితం అయ్యాయని,లోకేష్ అన్న పాదయాత్ర చేసేటప్పుడు ఎన్నో విధాలుగా ట్రోల్ చేశారని అవన్నీ పట్టించుకోకుండా ప్రజల కోసం లోకేష్ అన్న పాదయాత్ర చేశారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేసారు.

# గోపవరం మండలంలో ఉత్సాహంగా చీమా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో

రాష్ట్ర కౌన్సిలర్ మానుగుంట రవిశంకర్



**గోపవరం జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ వెంకటేష్) :** గోపవరం మండలంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ కార్యక్రమం ఉత్సాహంగా ఆహ్లాదంగా జరిగింది.ఈ సభ్యత్వ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మానుగుంట రవిశంకర్,మండల అధ్యక్షులు దగ్గుబాటి సుబ్బరాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కూరాకు రవి, మండల ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున్, వెంకటరమణ. పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమికపాఠశాలలో బొడ్డేచర్ల,బ్రాహ్మణపల్లి, అడుసువారిపల్లి, రేకులకుంట, సిద్ధార్థ నగర్, రామాపురం, రామాపురం, సంద్రపల్లి,సంద్రపలి, ఎల్లారెడ్డిపేట, మోడల్ స్కూల్ రాచాయపేట, ఉన్నత పాఠశాలలు బ్రాహ్మణపల్లి, రాచాయపేట పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ప్రతి పాఠశాలలో ఆప్యాయంగా పలకరించి సభ్యత్వం ఇచ్చిన ఉపాధ్యాయులందరికీ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదములు అని తెలియజేశారు. అలాగే సభ్యత్వం ఇచ్చిన ప్రతి గవర్నమెంట్ టీచర్స్ కు ప్రేమ పూర్వకంగా ఎన్ టి ఏ యూనియన్ క్యాలెండర్ అందజేయడం జరిగింది.

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

పశు వైద్య శిబిరాల పర్యవేక్షణ అధికారి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టీ.వి.సుధాకర్




**దువ్వూరు, జనవరి 27 ( ప్రజా జ్యోతి ) :** పశుసంవర్ధశాఖ మరియు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దువ్వూరు మండలంలోని కృష్ణంపల్లె గ్రామ పంచాయతీలో మంగళవారం పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టీ.వి.సుధాకర్ పాల్గొని రైతులకు పాడి పశువులకు సరైన సరైన పోషణ పెట్టుకొని సరైన సమయంలో చూలు కట్టించుకుంటే రైతు ఎంతగానో లబ్ధి పొందుతాడని అవగాహన కల్పించారు.ఈ శిబిరం లో పశువులకు 8 గర్భకోశవ్యాధులకు చికిత్స, 41దూడలకు న ట్టల నివారణమందులు, 55సాదారణ చికిత్స, 1320గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే 75 గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. అలాగే లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మం లో జమ్మలమడుగు పశుసంవర్ధక ఉపసంచాలకులు డాక్టర్ వీర బ్రహ్మం, జిల్లా పశు ఘనభివృద్ధి కార్యనిర్వాక అధికారి డాక్టర్ రాజా తిమ్మారెడ్డి , ప్రొద్దుటూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ధనుంజయ రెడ్డి, కానగూడూరు పశువైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి, వివి లక్ష్మి కాంత్, ఏహెచ్ఏ లు ఆరిఫ్, మహిత , సుప్రజ, రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్, రిలయన్స్ ప్రతినిధి అమీర్ మరియు ,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే..!!




**జి.కొండూరు:( జనవరి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మంగళవారం నేటి దినపత్రిక సూర్య సంబంధించిన 2026 సంబంధించిన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు పూర్తి చేసుకొని 19 వసంతంలోకి అడుగుడుతున్న శుభపరిణామము లో పత్రికా యాజమాన్యానికి పాత్రికేయులకు పాఠకులకు ఎమ్మెల్యే వసంత అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రజలకు ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారధిగా పని చేస్తున్న నేటి దినపత్రిక సూర్య మరింత ముందుకు సాగాలని తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ),జి.కొండూరు మండల తెదేపా అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, మైలవరం మండల పార్టీ అధ్యక్షులు జోనీ బోయిన గోపాల స్వామి,మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాడు రాము ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ సీనియర్ రిపోర్టర్ మైలవరం ఇన్చార్జి బేతపూడి చిన్న నరసయ్య పాత్రికేయులు మంతెన శ్రీనివాసరావు,మైక్ బాబురావు,దుర్గా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి నలుగురు వ్యక్తులు అరెస్టు

. ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, జనవరి27,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామం సమీపంలోని బహిరంగ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు నిందితుల నుండి మొత్తం రూ. 4850/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు, కోడిపందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు

# బేబీ ఆరోగ్యంపై న్యాయవాది శివరామకృష్ణ చొరవ




**మడకశిర , (ప్రజా జ్యోతి) జనవరి 27: మడకశిర ఇన్చార్జ్ :** మడకశిర మండలం ఎల్లోటి గ్రామానికి చెందిన శిరీష-ప్రవీణ్ దంపతులకు జన్మించిన శిశువు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. ప్రస్తుతం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసు పత్రిలోని ఎస్?ఎన్?సీయూ (స్పెషల్ నియోనేటల్ కేర్ యూనిట్) ప్రత్యేక విభాగంలో చికిత్స పొందుతోంది.ఈ విషయాన్ని తెలుసుకున్న హైకోర్టు న్యాయవాది, బహుజన చైతన్య వేదిక ప్రతినిధి శివరామకృష్ణ సంబంధిత వైద్యులతో సంప్రదించారు. బేబీ ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు.తరువాత శిశువు తల్లిదండ్రులతో కలిసి మాట్లాడిన న్యాయవాది, వైద్యులు వివరించిన ఆరోగ్య సమాచారం వారికి తెలియజేశారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, బేబీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్థానికులు న్యాయవాది శివరామకృష్ణ మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు. చిన్నారి ఆరోగ్యానికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు అధికారులు, వైద్యులు మరింత చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

# ఘనంగా ఎలక్ట్రిషన్ డే



**తాళ్లపూడి, జనవరి 27, ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రమైన తాళ్లపూడిలో ఘనంగా ఎలక్ట్రిషన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచానికి వెలుగు ఇచ్చిన ఎలక్ట్రికల్ బల్బు ను 1879 సంవత్సరం జనవరి 27 వ తేదీన శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ కనుగొనడం జరిగిందని. ఈ తేదీని ఎలక్ట్రిషన్ డే గా ప్రతి సంవత్సరం జరుపుకోవడం జరుగుతుందని యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎడిసన్ చిత్ర పటానికి పూలలు వేసి జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు కూడా ఎలక్ట్రికల్ విధులలో ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో వై రాజు,బొట్టా భాస్కరరావు, బ్రమిదల బీమరాజు ,కార్యదర్శి గుమ్మడి చంద్రశేఖర్, కోశాధికారి,శీలబోయిన శ్రీనివాస్,నూతంగి ప్రసాద్ ,బాబు వేంద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మైదుకూరులో అసాంఘిక కార్యకలాపాలపై స్పెషల్ డ్రైవ్



**జనవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మైదుకూరు పట్టణం లో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై పోలీసులతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా. మైదుకూరు పోలీసుల ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సి.ఐ కె .రమణా రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, నంద్యాల రోడ్డు, ఇండస్ట్రియల్ ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ, వెంకట సుబ్బయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో పట్టణంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

# జాతీయ తైక్వాండో పోటీల్లో పోలీస్ వారసుల సత్తా

### పతకాలు సాధించిన చిన్నారులను అభినందించిన జిల్లా ఎస్పీ



**బాపట్ల జనవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో బాపట్ల జిల్లా పోలీస్ కుటుంబానికి చెందిన చిన్నారులు ప్రతిభ చాటి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ నగరంలోని ఎస్?ఎమ్?ఎస్ ఇండోర్ స్టేడియంలో జనవరి 18 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించిన ఇండియా తైక్వాండో థర్డ్ కిడ్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్--2025--26 పోటీల్లో బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 బ్యాచ్ కానిస్టేబుల్ మల్లెల విజయ్ బాబు కుమార్తె రంజయు లోచన్ రజత పతకం, కుమారుడు నిక్షిప్త విజయ్ కాంస్య పతకం సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చిన్నారులు తమ తండ్రి విజయ్ బాబుతో కలిసి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ చిన్నారులను ఆత్మీయంగా అభినందించి, వారు సాధించిన పతకాలను అందజేశారు.గత సంవత్సరం డిసెంబర్ 27, 28 తేదీలలో గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెకండ్ ఏపీ స్టేట్ కిడ్స్ అండ్ ఫెడరేషన్ కప్--2025 పోటీల్లో రంజయు లోచన్ (9 సం.), నిక్షిప్త విజయ్ (7 సం.) లు గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆ ఎంపికను సద్వినియోగం చేసుకుంటూ జాతీయ వేదికపై పతకాలు సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుందని, కుటుంబానికి ప్రత్యేక సమయం దొరకడం కష్టమైన పరిస్థితుల్లోనూ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ తన పిల్లలను క్రమశిక్షణతో కూడిన క్రీడల్లో తీర్చిదిద్దిన కానిస్టేబుల్ విజయ్ బాబును ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ కుటుంబాల్లోని పిల్లలు చిన్న వయసులోనే తైక్వాండో వంటి ఆత్మరక్షణ క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచుతోందన్నారు. భవిష్యత్తులో ఈ చిన్నారులు అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి జిల్లాకు, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లెల విజయ్ బాబు, చిన్నారులు రంజయు లోచన్, నిక్షిప్త విజయ్, తైక్వాండో కోచ్ ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందకచర్ల, మరువపల్లిలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

**మడకశిర , జనవరి 27 (ప్రజా జ్యోతి) మడకశిర ఇంచార్జ్ :** మడకశిర మండల పరిధిలోని చందకచర్ల మరియు మరువ పల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు పొలాలను సందర్శించి రైతుల పంటలను పరిశీలించారు.క్షేత్ర పరిశీలన సందర్భంగా మొక్కజొన్న పంటలో లేట్ విల్ట్ అనే వ్యాధి గుర్తించబడింది. ఈ వ్యాధి వల్ల మొక్కలు పూత దశ లేదా కంకి దశలో అకస్మాత్తుగా వాడిపోవడం, ఆకులు పసుపు రంగులోకి మారి చివరకు ఎండిపోవడం, కాండం లోపల భాగం గోధుమ రంగులో మారి చెడిన వాసన రావడం, కింద భాగంలో పగుళ్లు ఏర్పడడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.అధికంగా నత్రజని వినియోగం వల్ల మొక్కలు అధికంగా పచ్చగా పెరిగి కాండం మృదువుగా మారడం, వేర్ల వ్యవస్థ బలహీనపడటం, వ్యాధులు మరియు కీటకాలు ఎక్కువగా ఆశించడం, పూత దశలో మొక్కలు వాడిపోవడం వంటి దుష్ప్రభావాలు ఏర్పడతాయని తెలిపారు. అలాగే నేలలో పోషక సమతుల్యత దెబ్బతిని దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న పంటకు పొటాష్ వినియోగం చాలా ముఖ్యమని, పొటాష్ వాడకంతో మొక్కల కాండం బలంగా మారి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, నీటి వినియోగ సామర్థ్యం మెరుగవుతుందని, గింజల నాణ్యత మరియు బరువు పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా లేట్ విల్ట్ వంటి



వ్యాధులను తట్టుకునే శక్తి పొటాష్ వలన పెరుగుతుందని పేర్కొన్నారు.వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న పొలాల్లో అజాక్సిస్ట్రోబిన్ ఇరవై మూడు శాతం ఎస్ సి మందును ఒక మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి కాండం చుట్టూ ముంచడం లేదా పిచికారీ చేయాలని తెలిపారు. అదేవిధంగా కార్బెండాజిమ్ లేదా థయోఫనేట్ మెథైల్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి వాడవచ్చని సూచించారు. విత్తనాలను ట్రైకోడెర్మా విరిడే లేదా ప్సూడోమోనాస్ ఫ్లోరసెన్స్ (పది గ్రాములు కిలో విత్తనం)తో శుద్ధి చేయడం, అలాగే బాగా కుళ్లిన పశువుల ఎరువు లేదా కంపోస్టులో ట్రైకోడెర్మా కలిపి పొలంలో వేయడం ద్వారా నేలలోని హానికర శిలీంధ్రాలు తగ్గుతాయని తెలిపారు.పంటల మార్పిడి ప్రాధాన్యత: ఒకే పొలంలో వరుసగా మొక్కజొన్న పంట వేయడం వల్ల నేలలో వ్యాధి కారక శిలీంధ్రాలు పెరుగుతాయని, అందువల్ల పప్పుదినుసులు లేదా నూనెగింజ పంటలతో పంటల మార్పిడి చేయడం చాలా అవసరమని అధికారులు సూచించారు. దీని వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడి, లేట్ విల్ట్ వ్యాధి తీవ్రత తగ్గి, దీర్ఘకాలంలో స్థిరమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.రైతులు సమతుల్య ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, మరియు శాస్త్రీయ నియంత్రణ చర్యలు పాటిస్తే మొక్కజొన్న పంటలో లేట్ విల్ట్ వ్యాధి నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు.

# "యువగళం" పాదయాత్రకు మూడేళ్లు -- లోకేష్

### నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో గేమ్‌చేంజర్

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 27: మడకశిర ఇన్చార్జ్ :** రాష్ట్ర రాజకీయాల్లో గేమ్?చేంజర్?గా నిలిచిన నారా లోకేష్ పాదయాత్ర "యువగళం" నేటితో మూడేళ్లు పూర్తి చేసుకుంది. 2023 జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం నుండి ప్రారంభమైన ఈ యాత్ర, రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ చైతన్యాన్ని రేకెత్తించిన ఘట్టంగా చరిత్రలో నిలిచిపోయింది.ఈ సందర్భంగా గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామానికి చెందిన డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, "లోకేష్ ప్రజల సమస్యల కోసం చేసిన ఈ మహాయాత్రకు మేమంతా రుణపడి ఉంటాం. ఆయన నాయకత్వం రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిచింది" అని పేర్కొన్నారు. మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడిగా, టిడిపి నాయకుడిగా ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ, "ఈ యాత్రలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు,




లోకేష్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం" అని అన్నారు.పాదయాత్ర విశేషాలు:మొత్తం 226 రోజులు, 3132 కిలోమీటర్లు, 97 శాసనసభ నియోజకవర్గాలు, 232 మండలాలు/మునిసిపాలిటీలు, 2097 గ్రామాలు.అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎదురైన అడ్డంకులు, అక్రమ కేసులు, మైకులు లాగడం వంటి అణచివేతల మధ్య లోకేష్ "దటీజ్ లోకేష్" అనే గుర్తింపు పొందారు.పాదయాత్ర ప్రారంభంలోనే బంధువు నందమూరి తారకరత్న మృతి, తండ్రి చంద్రబాబు అరెస్ట్ వంటి వ్యక్తిగత దుఃఖాలను అధిగమించి, లోకేష్ యువనాయకుడిగా కాకుండా యువకెరటంగా ఎదిగారు. యాత్ర ముగిసిన అనంతరం జరిగిన ఎన్నికల్లో 97 నియోజకవర్గాల్లో 90లో కూటమి అభ్యర్థుల విజయం సాధించడం ఈ యాత్ర ప్రభావాన్ని స్పష్టంగా చూపుతోంది.యువతకు ఉపాధి, మహిళలకు భద్రత, మధ్యతరగతికి భవిష్యత్తుపై నమ్మకం కలిగించిన యాత్రగా ప్రజల మదిలో నిలిచింది. లోకేష్ ని సమర్థవంతమైన నాయకుడిగా ప్రజలలో, పార్టీలో ప్రత్యేకంగా నిలిపిన యాత్ర ఇది.విశ్లేషణ: ఈ యాత్ర ద్వారా లోకేష్ పార్టీకి ఒక యువ నాయకుడిని పరిచయం చేయడమే కాకుండా, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఇది కేవలం రాజకీయ ప్రయాణం కాదు -- ప్రజల గుండెల్లో నమ్మకాన్ని నాటిన ఉద్యమం.

# " రాజీలేని పోరాటం - జర్నలిస్టుల హక్కుల కోసం సిద్ధం

**– ఏపీడబ్ల్యూజేఎఫ్.**

**సమస్య ఏదైనా.. పోరాటం సమిష్టిగా! జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జీలుగుమిల్లిలో ఏపీయూడబ్ల్యూజేఎఫ్ గర్జన."**

**ఒక జర్నలిస్టుకు సమస్య ఎదురైతే, యూనియన్ సభ్యులందరూ బాధితుడికి అండగా నిలవాలని పిలుపు.**

**వచ్చే నెలలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభ/సమావేశానికి సంబంధించిన ముందస్తు ప్రణాళికపై చర్చ.**

**జనవరి..27.( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ) :** జర్నలిస్టులందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( ఏపీయూడబ్ల్యూజేఎఫ్ ) పిలుపునిచ్చింది. మంగళవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలో యూనియన్ సభ్యుల అత్యవసర సమావేశం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది.?సమిష్టి పోరాటమే మార్గం ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో వార్తా సేకరణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సంఘటిత శక్తి ద్వారానే జర్నలిస్టుల హక్కులను కాపాడుకోగలమని, తోటి విలేకరికి కష్టం వస్తే అందరూ ఏకతాటి పై నిలబడాలని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిపరమైన మెళకువలు పెంపొందించుకోవడంతో పాటు, సామాజిక బాధ్యతను విస్మరించకూడదని సూచించారు.?వచ్చే నెలలో నియోజకవర్గ స్థాయి సదస్సు?వచ్చే నెలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సమావేశానికి సంబంధించిన కార్యాచరణను ఈ సందర్భంగా ఖరారు చేశారు. ఈ సదస్సును విజయవంతం చేయడం ద్వారా యూనియన్ బలాన్ని చాటాలని, ఇందుకోసం మండలంలోని ప్రతి జర్నలిస్టు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.?ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ?నెలటూరి అప్పారావు, కొప్పుల సాయి, నక్కా శ్రీనివాస్, చాపల లక్ష్మణ్?మర్రి జాన్ మోసెస్, ఓబిలిశెట్టి రవి, కూరాకుల సత్యనారాయణ, మేకల మంగరాజు?కడిమి సాయి, జాలా వంశీ, మారుముడి జయంత్, బట్టు సందీప్?కూరాకుల రామాంజనేయులు, వారిగేటి బెంజ్, బల్లె రవికుమార్, మరీదు మంగరాజు మరియు ఇతర జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.



# రేషన్ షాపును ఓపెన్ చేసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**జనవరి 27 (ప్రజాజ్యోతి/చింతలపూడి) :** కష్టపడినా ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా ఉంటాను అని చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ ఫాతిమాపురంలో కార్యకర్త అధినేత కార్యక్రమంలో భాగంగా రేషన్ దుకానాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషోర్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి తో పాటు కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తామని, అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా భావిస్తూ, ముందుకు వెళ్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే కార్యకర్తలే బలమని, పార్టీ బలోపేతం కోసం గ్రామీణ స్థాయి నుంచే పటిష్టమైన వ్యవస్థను నిర్మించాలని అన్నారు.కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు వెళ్లాలి అని సూచించారు. సీఎం చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరం, అనుభవజ్ఞుడైన నాయకుడిగా పాలనలో స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టే శక్తి చంద్రబాబుకే ఉందని, అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యం చేస్తూ పాలన సాగిస్తున్నారు. రాష్ట్రానికి బాబు నాయకత్వం ఎంత అవసరమో ప్రజలే గుర్తిస్తున్నారు అని అన్నారు.

కార్యకర్తలే పార్టీకి ప్రాణం పార్టీ కార్యకర్తల సంక్షేమం,తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ ప్రథమ ప్రాధాన్యతేనని స్పష్టం చేశారు.ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుల్లా చూసుకునే పార్టీ తెలుగుదేశం.మహిళలు బయటకు వెళ్లి వారి ఆర్థికంగా బలపడాలని మహిళా స్త్రీ శక్తి పథకం తీసుకువచ్చారని అన్నారు. అదే విధంగా తల్లికి వందనం పేరుతొ ఇంట్లో ఎంత మంది ఉన్నారో వారి అందరకి నగదు వేసేరని



అన్నారు.విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం నాణ్యమైన భోజనం పెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు.చింతలపూడి ఎత్తిపోతాల పథకం వచ్చే సంవత్సరం నాటికీ పూర్తి అవుతుందాని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ వచ్చే ఏడాది నాటికీ ముఖ్యమంత్రి పూర్తి చేస్తారని అన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకారించాలని అన్నారు.పంచాయతీ అభివృద్ధి కి తీర్మానం ఇవ్వాలని, ఇవ్వకపోతే ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. రోడ్లు వేస్తున్నామని,నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఇద్దరం కలసి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాట్టు తెలిపారు. పామాయిలు రైతులకు మద్దతు ధర ఎంతో కృషి చేసేరాని గుర్తు చేసేరు.ఢిల్లీ లో జిల్లా నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కూటమి కార్యకర్తలను రెచ్చ గోడితే సహించను అని, మీరు రెచ్చ గోడితే రెచ్చిపోయే పరిస్థితి లేదు.కార్యకర్తలను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోము.

ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ,మండల పార్టీ అధ్యక్షులు. చింతం విష్ణు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, చిదరాల. మధుబాబు, గ్రీన్ అండ్ బ్యూటిషన్, డైరెక్టర్. పల్లి. శ్రీను,గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి. చంద్రశేఖర్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ కనమతరెడ్డి. రాజశేఖర్ రెడ్డి, జనసేన గ్రామ కమిటీఅధ్యక్షులు.కోసన చంద్రబాబు, ఎన్డీఏ కూటమి నాయకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబివి ల్లో నాన్ టీచింగ్ పోస్టుల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు న్యాయం చేయాలి - డివైఎఫ్ఐ

**జనవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నాన్ టీచింగ్ పోస్టుల భర్తీలో రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల ఉద్యోగాల కోసం జిల్లా లో వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని అటువంటి వారికి న్యాయం చేయాలని పోస్టుల భర్తీ ప్రక్రియలో అధికారులు ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్ని, శివ తెలిపారు.మంగళవారం కడప కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ చెరుకూరి.శ్రీధర్ కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి మూడవ తేదీ నుండి 11వ తేదీ వరకు నిరుద్యోగుల నుంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల కోసం నిరుద్యోగ అభ్యర్థుల నుంచి అప్లికేషన్ ప్రక్రియను ప్రారంభించారు. కడపలో సర్వ శిక్ష అభియాన్ కార్యాలయం లో అప్లికేషన్లు నిరుద్యోగుల నుంచి స్వీకరించడం జరిగింది అయితే జిల్లాలో 35 పోస్టులకు గాను 3500 అప్లికేషన్లు నిరుద్యోగులు పోస్టుల కోసం దరఖాస్తులు అప్లై చేశారు. అయితే ఈ పోస్టుల భర్తీ ప్రక్రియలో అనుమానాలు కలుగజేస్తున్నాయని తెలిపారు.ఉద్యోగాలకు అప్లై చేసుకున్న నిరుద్యోగుల కు అధికారిక గుర్తింపుతో అక్నాలెడ్జిమెంట్ రసీదు ఇవ్వలేదని క్రమ సంఖ్య వేసి నిరుద్యోగులకు పేపర్ ఇచ్చారని అన్నారు.అదే విధంగా పోస్టుల భర్తీ ప్రక్రియ గురించి నిరుద్యోగుల అప్లికేషన్లు వంటివి ఇతర సమాచార వెబ్ సైట్లలో ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. అంతే కాకుండా రాజకీయ జోక్యం వంటివి జరుగుతున్నాయన్న ప్రచారం విస్తృతంగా జరుగుతున్నదని అన్నారు.కావున నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా అప్లై చేసిన నిరుద్యోగుల పేర్లు అప్లికేషన్ వివరాలు వెంటనే అధికారికి వెబ్సైట్లో పొందుపరిచి నియామక ప్రక్రి యపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ముఖ్యంగా రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని సంబంధిత కార్యాలయాల ద్వారా అధికారిక ప్రకరణ విడుదల చేసి నిరుద్యోగులు నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో పోస్టులలో అవకతవకలు జరుగుతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్,రమణ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇనుమూరు గ్రామ గిరిజనులకు న్యాయం చేయాలి

రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి కు కలిసిన ఆదివాసి గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘాలు.




**బుట్టాయగూడెం జనవరి27(ప్రజాజ్యోతి):–**గిరిజనుల పంటలను ధ్వంసం చేసి 20మంది గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆదివాసి గిరిజన వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర ప్రతినిధుల బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.మండలంలోని ఇనుమూరు గ్రామంలో గిరిజనులు వేసిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసి,అడ్డొచ్చిన గిరిజనుల,గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన ఎస్ ఐ,తహశీల్దార్ లపై తగు చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర ప్రతినిధుల బృందం మంగళవారం విజయవాడలో రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకుల బృందం రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి కి ఇనుమూరు గిరిజనుల పంటలను గిరిజనేతరులు ధ్వంసం చేయడాన్ని,పోలీసులు,రెవెన్యూ అధికారులు దౌర్జన్యం చేసిన తీరును వివరించామని తెలిపారు.ఎస్టి కమిషన్ చైర్మన్ ను ఇనుమూరు గ్రామాన్ని సందర్శించి, ధ్వంసం చేసిన పంటలను పరిశీలన చేయడానికి ఒకసారి రావాలని కోరినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన ఎస్టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం కు తెలియజేస్తానని ఇనుమూరు గ్రామాన్ని పర్యటన చేస్తానని హామీ ఇచ్చినట్లు బృందం సభ్యులు తెలిపారు. ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన,వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఏ రవి,ఏ అశోక్, ఉపాధ్యక్షులు తెల్లం రామకృష్ణ, జిల్లా నాయకులు పోలోజు నాగేశ్వరరావు, కారం భాస్కర్, కారం ముత్యాలరావు, పి శేఖర్ లు ఉన్నారు.

# కొండా సింగరాయ స్వామి సమీపంలోఆటో బోల్తా



**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి జనవరి 27:** బ్రహ్మంగారిమఠం మండలంలోని శ్రీ కొండా సింగరాయ స్వామి వద్ద ఆటో బోల్తా పడి 8 మందికి గాయాలు 108 సహాయంతో గాయపడిన వారిని కడప రిమ్స్ కు తరలించారు. గాయపడిన వారు రాయచోటి మండలం సుండుపల్లి గ్రామానికి చెందినవారు. బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వస్తున్న తరుణంలో సింగరాయ స్వామి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడడం జరిగిందని తెలిపారు. గతంలో కూడా ఈ ప్రదేశంలోనే చాలా ప్రమాదాలు జరిగాయి. ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. లోతైన గుంతగా ఉన్న ప్రాంతంలో కనీసం సేఫ్టీ వాల్స్ కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి. రోడ్డు అప్ అండ్ డౌన్ ఉండడం వలన అదుపుతప్పడం జరుగుతుందంటూ స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని అప్ అండ్ డౌన్ ఉన్న రోడ్డును సక్రమంగా చేసి లోతైనటువంటి ప్రాంతాలను గుర్తించి సేఫ్టీ వాల్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# గుత్తి ఎస్సై 2 అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో రోడ్ భద్రత వారోత్సవాలు



**గుత్తి జనవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీలో గాంధీ సర్కిల్ నందు ఈరోజు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈరోజు గుత్తి లోని గాంధీ సర్కిల్లో  ౨× అమీర్ ఖాన్ సార్ గారి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైన

# సమ్మె నోటీసు ఇచ్చిన ఆత్మకూరు అంగన్వాడీ కార్యకర్తలు..

వీరికి మద్దతు తెలిపిన సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య



**ఆత్మకూరు జనవరి 27,ప్రజా జ్యోతి:**వచ్చే నెల 12 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆత్మకూరు అంగన్వాడీ కార్యకర్తలు నేడు కార్యాలయ అధికారిని సిడిపిఓ సునీలతకు సమ్మె నోటీసు అందించారు.సిఐటియు ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రాంత అంగన్వాడి కార్యకర్తల యూనియన్ కార్యదర్శి పి.రాధ, అధ్యక్షులు కే.రవణమ్మ, సెక్టర్ లీడర్లు కుసుమ, లావణ్య, మీనాక్షి, మస్తానమ్మ తదితరులు ఈ నోటీసు అందించిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశాన్ని సీఐటీయూ అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, మరియు అంగన్వాడి కార్యకర్తల కార్యదర్శి రాధా మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం ఫిబ్రవరి 12 వ తేదీన తాము సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు.లేబర్ కోడ్స్ ను రద్దు పరచలని, తమ కనీస వేతనాన్ని 26 వేలకు పెంచాలని,తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మరికొన్ని సమస్యలపై తాము సమ్మె చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయములో మన్యుసూక్త హోమము



**గుంతకల్లు జనవరి 27 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం మన్యుసూక్త హోమము వేదపండితులు, అర్చకులచే నిర్వహించబ డింది. సాయంకాలం మంగళవారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి కి ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీ మేడేపల్లి విజయరాజు, అధికారులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూ రికార్డుల సర్వే పనులు చురుగ్గా సాగాలి - జిల్లా కలెక్టర్




**జనవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను జిల్లాలో ప్రణాళిక ప్రకారం చురుగ్గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్ గారు, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మితో కలిసి భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా హాజరయ్యారు.

# ములకనూరు, తిమ్మాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం..



**కంబదూరు జనవరి 27(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండలం లోని ములకనూరు , తిమ్మాపురం గ్రామాలలో రబీ సీజన్ లో పంట పెట్టిన పొలాల్లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని ఏవో మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించి, ఆయా గ్రామాల రైతులకు పెట్టిన పంటలపై యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. రబీలో పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు ఆధారంగానే పండించిన పంటకు మద్దతు ధర మరియు ఇతర ప్రభుత్వ పథకాలు అందుతాయని రైతులకు ఆయన సూచించారు. ఖరీఫ్ సీజన్ నందు కందులు సాగు చేసిన రైతులు మద్దతు ధర కోసం రైతు సేవా కేంద్రంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్న స్వామి గుడిలో పూజలు నిర్వహిస్తున్న అర్చకురాలు కళ్యాణి కి న్యాయం చేసి ఆదుకోవాలని వేడుకలు

**గుంతకల్లు జనవరి 27 (ప్రజా జ్యోతి):** ఉరుకుంద ఈరన్న స్వామి పై భక్తితో ఎన్నో సంవత్సరాలుగా పూజలు చేసుకుంటూ బ్రతుకుతున్నా మని ఇప్పుడు ఉన్న ఫలంగా తొలగిస్తే ఎక్కడికి వెళ్లాలని ఉరుకుంద ఈరన్న స్వామి గుడి పూజారులు, దాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు పట్టణంలోనే ఆచారమ్మ కొట్టాలలో ఉన్నటు వంటి శ్రీ లక్ష్మీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో అర్చకులు, గుడి దాతలు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్చకురాలు కళ్యాణి మాట్లా డుతూ గత 28 సంవత్సరాలు గా దేవాలయంలో తన భర్త మధు పూజలు చేస్తున్నట్లు, గత కొన్ని సంవత్సరాల కిందట తన భర్త చనిపోయాక కూడా పూజా విధానం అలాగే కొన సాగించినట్లు తెలిపారు. గత రెండు నెలల కిందట తన కూతురు వివాహం కోసం ఒక నెల రోజులు వేరే ఊరికి వెళ్లాల ని గుంతకల్లు మున్సిపాలిటీలో విద్యుత్ విభాగంలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నటువంటి రవి అనే వ్యక్తికి గుడి తాళాలు ఇచ్చి ఒక నెల తర్వాత వస్తాన ని అప్పుడు తాళాలు ఇవ్వాల ని చెప్పి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు వచ్చి తాళాలు అడుగుతుంటే నీకు ఎటువంటి సంబంధం లేదని గుడి మాది అని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రవి అనే వ్యక్తి ఊరికనే జంజం వేసుకొని పూజలు చేస్తున్నట్లు, ఆ విధంగా ఎవరు వేసుకోరాదని అతను పూజలు చేస్తున్నప్పటి నుంచి దేవాలయంలో సరిగా పూజలు జరగడం లేదని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన వ్యక్తులు ఉన్న పలంగా తను ఉన్నటువంటి ఇంటిని కూడా కాళీ చేయించారని, ఇప్పుడు ఉండడానికి ఇల్లు లేక అవస్థలు పడుతున్న ట్లు కంటతడి పెట్టుకున్నారు. ఇదే జీవనాధారంగా బ్రతుకు తున్నామని ఉన్నఫలంగా వద్దంటే ఎలా బ్రతకాలి, ఎక్క డికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం

## ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జనవరి 27 (ప్రజా జ్యోతి):** ఉచితంగా నిర్వహించే కంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని మారమ్మ గుడి కథలు వీధిలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో వయసు పరిమి తి లేకుండా కంటిలో పొర, చూపు మసక, కంటినొప్పి,నీళ్లు రావడం, చూపు తగ్గడం వంటి అన్ని రకాల కంటి సమస్యల ను ఉచితంగా పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమనే వారిని మీ ఇంటి నుండి బస్సు ద్వారా బళ్లారి కంటి ఆసుపత్రికి తీసు కువెళ్లి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారు. ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి మీ ఇంటి వద్దనే చేరుస్తారు. ఆపరేషన్ పేషెంట్ తో పాటు మరొకరిని కూడా వెంట తీసు కు వెళ్ళవచ్చు అందరికీ భోజన సదుపాయాలు కూడా వారే కల్పిస్తారు. మీ అందరి సహ కారంతో కేవలం 30 రోజుల్లోనే కర్నూలు జిల్లా నుండి అనంత పురం జిల్లా గుంతకల్లుకి వచ్చిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని గెలిపించినందుకు కృతజ్ఞత భావంతో అభివృద్ధి తోపాటు సామాజిక సేవలు నిర్వహిస్తున్నాము. నేటి నుండి ఒక్కొక్క రోజు ఒకచోట పాత గుంతకల్లు శివాలయం దగ్గర, రోటరీ స్కూల్ దగ్గర, ట్రావెల్స్ బంగ్లా, కసాపురం గ్రామం, రామలింగ కాంప్లెక్స్, నాగ సముద్రం ప్రాంతాలలో శిబిరాల నిర్వహిస్తారు ఇక్కడ తప్పిన వారు అక్కడ పోయి పరీక్షలు చేపించుకోవచ్చునని.ఈ సమాచారాన్ని వార్డులోని కౌన్సిలర్ లు, ఇన్చార్జులు ప్రజలందరికీ తెలియపరచే బాధ్యత తీసుకొని, ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మొక్కన్న గారి గుణశేఖర్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, కౌన్సిలర్ వై. సుధాకర్, అంజి మరియు కూటమి ప్రభుత్వం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సీకే దిన్నె మండలంలో కరపత్రాల ఆవిష్కరణ

## గుంటూరులో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి



**చింతకొమ్మ దిన్నె ప్రజా జ్యోతి 27:** గుంటూరులో ఈ నెల 29 నుంచి ఫిబ్ర వరి 1 వరకు జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజ యవంతం చేయాలని మంగళవారం సీకే దిన్నె మండల కేంద్రంలో కరప త్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ, గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణలో నిర్వహించనున్న ఈ సమావేశాల్లో వ్యవసాయ రంగ సమస్యలపై సదస్సులు, సెమినార్లు, ప్రదర్శనలు (ఎగ్జిబిషన్)తో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా అనేకమంది వ్యవసాయ రంగ నిపుణులు, మేధావులు పాల్గొంటారని చెప్పారు.వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కబంధ హస్తాలకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరమైన చట్టాలను తీసుకొస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే దేశ రైతాంగానికి నష్టం కలిగే విధంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందాలు చేసుకుంటోందని విమర్శించారు. రైతాంగం ఎన్నాళ్లుగా కోరుతున్న మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో రైతాంగ సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తారని తెలిపారు. ఈ సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా రైతాంగాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, మండల కమిటీ నాయకులు చిన్న సిద్ధయ్య, వెంకటరెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తాసిల్దార్ అవార్డు గ్రహితను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు



**గుంతకల్లు జనవరి 27 (ప్రజా జ్యోతి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా సోమవారం ఉత్తమ తాసిల్దార్ అవార్డు అందుకున్న గుంతకల్లు మండల తాసిల్దార్ ఎస్ రమాదేవి ను మంగళ వారం తాసిల్దార్ కార్యాలయం లో గుంతకల్లు మండలం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద రాముడు, గోపాల్, శేషపని రాజు మరియు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి కె.ఎన్. జీవితకు ఘన సన్మానం



**గుంతకల్లు జనవరి 27 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు కె.ఎన్. జగన్నాథ్ సతీమణి కె.ఎన్. జీవిత అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం కామినహాల్ గ్రామానికి చెందిన టిడిపి అధ్యక్షులు ఎస్. పరశురాముడు మరియు ఎన్.టి. దస్తగిరి, మహబూబ్ బాషా సోమవారం జీవిత, జగన్నాథ్ దంపతులకు శాలవాలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, జీవిత భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించి ప్రజా భిమానాన్ని పొంద ుతూ ప్రజలకు సేవ చేయాలని హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆకాంక్షించారు.

# చంద్రబాబు విజన్ - లోకేష్ యాక్షన్

# ఆశ్రమ పాఠశాలల పై ఎప్పుడు.

**సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ దృష్టికి గిరిజన ఆశ్రమ పాఠశాల టీచర్స్ సమస్యలు**

**అనుభవానికి అండగా నిలవండి - పదోన్నతులు కల్పించి మెగా డీఎస్సీని నిర్వహించండి.**

**ఏజెన్సీ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న టీచర్లకు ప్రాధాన్యతనిస్తూ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలి.**



**జనవరి..27.. ( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్స్ ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి అయినటువంటి నారా లోకేష్ ని మంగళగిరిలోని టిడిపి పార్టీ ఆఫీస్ నందు రాష్ట్ర కాంట్రాక్ట్ టీచర్స్ యూనియన్ నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ రాబోయే డి.ఎస్.సి నందు రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు కాంట్రాక్ట్ టీచర్స్ గా పనిచేస్తున్నటువంటి 1284 మందిని మినహాయించి డి.ఎస్.సి నోటిఫికేషన్ ఇవ్వాలని. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి సి.ఆర్. టి.ఎస్. 1284 మంది న్ని మన కూటమి ప్రభుత్వం నందు రెగ్యులర్ చేసి వారి యొక్క కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరడం జరిగింది. అందుగ్గాను కూటమి ప్రభుత్వ నాయకులైనటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు లోకేష్ సాహకూలంగా స్పందించి తప్పకుండా న్యాయం చేస్తానని మాట ఇచ్చి ఉన్నారు.మంగళగిరి టిడిపి పార్టీ ఆఫీస్ నందు రాష్ట్ర సిఆర్టి యూనియన్ నుండి కలిసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి టీ. రమేష్ రాష్ట్ర ఉప ఉపాధ్యక్షులు మోహన్ కలమ్ వెంకటేష్ రాష్ట్ర కోశాధికారు మూర్తి. రాష్ట్ర సభ్యులైనటువంటి కే వెంకట్ బాలు. శివ జ్యోతి.పోసమ్మ. లక్ష్మణ్ కృష్ణారెడ్డి. గోపాలకృష్ణ. కిషోర్. రమేష్. మహేష్. శ్రీహరి. మధు. చంద్రశేఖర్. పుణ్యవతి. ప్రసాద్ రావు

# విధులకు ఎగనామం పెడుతున్న ఉపాధ్యాయులకు కొమ్ముకాస్తున్న అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ.

**అల్లూరి జిల్లా విద్యార్థి సంఘం నాయకులుఆరోపణ.**

**గిరిజన పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పవలసిన గిరిజన ఉపాధ్యాయులే గిరిజన పిల్లలకు విద్యాబుద్ధులునేరపకుండాతరచూ విధులకు ఎగనామం పెడుతున్న వైనం అనంతగిరి మండలంలో ఎక్కువగా ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సాక్షాధారాలతో ఆరోపణలుచేస్తూసంబంధిత విద్యాశాఖ అధికారులకువిద్యావ్యవస్థ.ఉపాధ్యాయుల పనితీరుపై ఫిర్యాదులు చేసిన ప్రయోజనం లేదు. విద్యార్థిని. విద్యార్థుల తల్లిదండ్రులు గిరిజన పిల్లల భవిష్యత్తు ఎటువైపు వెళుతుందో ఆలోచించవలసిన సమయం ఆసన్నమైనది.**





అనంతగిరి మండలం. జనవరి 27. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పెద్దకోట గ్రామపంచాయతీ పరిధి చింతలపాలెం గ్రామ ఎం.పీ.పీ పాఠశాల ఉపాధ్యాయుడు రెండు నెలల నుండి విధులకు ఎగనామం పెట్టి పాఠశాల మూసి వేశా రని జనవరి 26. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కనీసం పాఠశాలలో జెండా ఎగరవేయలేదని ఎంత దారుణంగా ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉందో ప్రతి ఒక్క పౌరుడు గమనించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యార్థి సంఘం నాయకులు బడ్నాయిని చంటిబాబు. మాధవ రావు. బాబ్జి. స్వామి చింతల పాలెం గ్రామస్తులు విలేకరుల ను కలిసి తెలిపారు. ఎగ నామం పెడుతున్న ఉపాధ్యా యులకు అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ(వన్.)) కొమ్ముకాస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. విద్యాశాఖ అధికారి బాలాజీకి తెలియకుండా ఏ విషయం ఉండదని అన్నీ తెలిసిన తెలియనట్లు అధికారి నటిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు.గతంలో కొంతమంది ఉపాధ్యాయులు పనితీరుపై సంబంధిత విద్యాశాఖ అధి కారులకు విద్యార్థి సంఘం నాయకులకు ఫిర్యాదు చేయగా అనంతగిరి బాలికల పాఠశాల టు లో సదరు ఉపాధ్యాయులను పిలిపించుకొని తూతూ మంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకున్నారని ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని విద్యార్థి సంఘం నాయకుడుచంటిగుర్తు చేశారు. శాఖా పరమైన చర్యలు లేకపోవడం వల్ల కొందరు ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఎం.ఈ.ఓ బాలాజీ నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుందని ఇటువంటి అధికారులు మండలంలో ఉంటే విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోతుందని నాయకులు తీవ్రంగా విమర్శించారు. త్వరలో విద్యా ఉద్యమం గ్రామ గ్రామాలలో చేపడతామని సంఘం నాయకుడు చంటి తెలిపారు.

# పది వేల మంది సైన్యంతో సిద్ధంగా ఉన్నాం

**:ఉమామహేశ్వర నాయుడు.**

**వైసీపీ హాయంలో నవరత్నాల ద్వారా లక్షలాధి కుటుంబాలకు భరోసా కల్పించింది.**

**పార్టీ బలోపేతం చేసేందుకు గ్రామం నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన వ్యవస్థను నిర్మించాం.**




**కళ్యాణదుర్గం : జనవరి 27,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సమన్వయ కమిటీ సమావేశాన్ని శ్రీనివాస కళ్యాణ మండపంలో కళ్యాణ దుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి,ఎమ్మెల్సీ మంగమ్మ,సింగనమల సమన్వయకర్త శైలజనాథ్,మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్,జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, నియోజకవర్గం పరిశీలకులు మహేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి వజ్రా భాస్కర్ రెడ్డి,సెంట్రల్ ఎగ్జిబిషన్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ,పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే పది వేల మంది కార్యకర్తలతో ఒక సైన్యంలా సిద్ధంగా ఉన్నాం అని గ్రామ,వార్డు స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కార్యకర్తకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించామని తేల్చి చెప్పారు.జగనన్న పాలనలో సంక్షేమం అనేది రాజకీయ నినాదంగా కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించే వాస్తవంగా మారిందని నవరత్నాలు ద్వారా లక్షలాది కుటుంబాలకు భరోసా కల్పించి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం ద్వారా అవినీతి లేని పాలనకు జగనన్న నాంది పలికారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు.అలాగే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఇద్దరూ కలిసి బీటీపీ కాలువ భూములకు 100 కోట్లు పరిహారం ఇచ్చిన జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేదు అని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇది అధికారిక రికార్డుల్లో ఉన్న నిజం.అలాంటి విషయాన్ని కప్పిపుచ్చి,ఏమీ చెయ్యలేదు అని స్థానిక ఎమ్మెల్యేలు తన గొప్పతనంగా ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని వారు మండిపడ్డారు.పనిచేసింది ఒకరు,క్రెడిట్ తీసుకుంటోంది మరొకరు అనే పరిస్థితిని ప్రజలు గమనిస్తున్నారని కళ్యాణ దుర్గం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయి నుంచి,నియోజకవర్గ స్థాయి వరకు బలమైన వ్యవస్థను నిర్మించామని మాదినేని ఉమామహేశ్వర నాయుడు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల కన్వీనర్ లు,ఎంపీపీలు,డీలర్లు,సర్పంచ్ లు కార్యకర్తలు హాజరయ్యారు.

# కళ్యాణదుర్గంలో వైసీపీ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం.

## వైఎస్సార్సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన నేతలు.



నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం నలుమూల ల నుండి భారీగా పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు.ముఖ్యంగా గ్రామ మరియు వార్డు స్థాయి కమిటీల నియామకం,రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్సీ మంగమ్మ,జడ్పీ చైర్?పర్సన్ గిరిజమ్మ,మాజీ మంత్రి సాకే శైలజనాథ్,హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.వారితో పాటు జిల్లా పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి,నియోజకవర్గ పరిశీలకులు మహేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి,సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు.ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ సమర్థవంతమైన కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని నేతలు పిలుపునిచ్చారు.కార్యకర్తలకు అండగా ఉంటామని,సమన్వయంతో పనిచేసి పార్టీని మళ్లీ విజయపథంలో నడిపించాలని తలారి రంగయ్య కోరారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కమిటీలు కీలక పాత్ర పోషించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కన్వీనర్లు,జడ్పీటీసీలు, ఎంపీపీలు,మాజీ సర్పంచులు మరియు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాన్స్ పార్మార్ల దొంగలుఅరెస్ట్




**పోరుమామిళ్ల ప్రజా జ్యోతి న్యూస్ :**ట్రాన్స్ పార్మార్లను పగలగొట్టి రాగి వైర్ టెత్తుకెళ్లే దొంగలను అరెస్ట్ చేసినట్లు ఉన్న ట్రాన్స్ పార్మార్లను రాత్రిపూట పగలగొట్టి విద్యుత్ రాగివైర్ ఎత్తు కెళ్లే దొంగల ముఠా అరెస్ట్ చేసినట్లుపోరుమామిళ్లసీఐ హేమసుందర్ రావు,ఎస్సై కొండా రెడ్డి తెలిపారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూపోరుమామిళ్ల మండలం ఎరసాలకు గ్రామానికి చెందినగొంగటిచెంద్రాయుడు,ముత్యాల రామలాక్షుమయ్య,గొంగటి భూతయ్య,గొంగటి దిలీప్ కుమార్, జంబారపు నాగేంద్ర, మైదుకూరు మండలం పప్పనపల్లి సిరిపల్లి ప్రసన్నలు ఒక ముఠాగా ఏర్పడిపోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు,అట్లూరు, చాపాడు,ఖాజీపేట,వేంపల్లిప్రాంతా ల్లో ని రైతుల పొలాల్లో ఉన్న ట్రాన్స్ పార్మార్ల ను రాత్రిపూట విప్పి పగలగొట్టి అందులోని రాగి వైర్ ఎత్తుకెళ్ళి ముద్దలుగా చేసి బయట విక్రయాలు చేసిజల్సాలకుపాల్పడు తుండేవా న్నారు.వీరిపై అనేక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయన్నారు.పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ఎక్కువగా ట్రాన్స్ పార్మార్ల ను పగలగొట్టిన కేసులు నామోదుకావడంతో కడపజిల్లా ఎస్పీ విశ్వనాథ నచికేతు ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పీసూచన లతో ఈకేసును ఛాలెంజ్ గా తీసు కొనిఎస్సైకొండారెడ్డిబృదంతోగాలి ంచగామంగళవారంఉ దయంపోరుమామిళ్లపట్టణంలోనిసీతారామపురం వెళ్లే దారిలోఉండగా వారిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేయగా ఎక్కడె క్కడ ట్రాన్స్ పార్మార్ల ను పగలగొ ట్టింది అన్న వివరాలు వెల్లడించా రన్నారు.వారిచ్చిన సమాచారం మేరకు ఆరుమందిని అదుపులోకి తీసుకొనివారి నుంచి 2లక్షలకు పైబడి రాగి వైర్ ముద్దలుమరికొంత రాగి వైర్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని,కోర్టుకు వారిని హాజరుపరుస్తున్నట్లు తెలి పారు.

# సాగరం బీజేపీ అధ్యక్షుడుని కలిసిన జనసేన నాయకులు..



**అనంతసాగరం జనవరి 27,ప్రజా జ్యోతి:** భారతీయ జనతా పార్టీ అనంత సాగరం మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అల్లంపాటి సాంబ శివారెడ్డిని మంగళ వారం అనంతసాగరంలో మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు. ఈ సందర్భంగా జనసేన పార్టీ క్యాలెండర్ ను అయనకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కంటే శ్రీనివాస్ భరత్,హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆర్.వి రమణ రెడ్డి ,ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కానగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే అమిలినేని కృషితో నెరవేరనున్న రైతన్నల కళ.

### బీటీపీ పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్.

### దశాబ్దాల కల సాకారం దిశగా అడుగులు.ఏపీ సాగునీటి ప్రాజెక్టులకు జనసత్వాలు.

### 19 ప్రాజెక్టులే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు.

### రైతాంగం చిరకాల వాంఛ అయిన బీటీపీ ప్రాజెక్ట్ పనుల పూర్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్.



**కళ్యాణదుర్గం : జనవరి 27,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటిరంగంలో సరికొత్త అధ్యాయం మొదలవుతోంది.పెండింగ్?లో ఉన్న ప్రాజెక్టులకు మోక్షం కలిగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం రైతాంగంలో ఆశలు రేకెత్తిస్తోంది.ముఖ్యంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో భైరవానితిప్ప (బిటిపి) ప్రాజెక్టుకు లైన్ క్లియర్ కావడం విశేషం.రాష్ట్రంలోని బీడు భూములను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది.ప్రాధాన్యత క్రమంలో (ప్రియారిటీ – బెస్ట్) ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీఎం ఆదేశించడంతో,నీటి పారుదలశాఖ అధికారులు అత్యంత కీలకమైన 19 ప్రాజెక్టులను ఎంపిక చేశారు.ముందు వరుసలో ఉన్న ప్రధాన ప్రాజెక్టులు?ఎంపిక చేసిన జాబితాలో రాయలసీమ,కోస్తా ప్రాంతాలకు వరప్రదాయినిగా మారే ప్రాజెక్టులు ఉన్నాయి.కోస్తాంధ్ర లో వెలిగొండ,కొరిశపాడు, పాలేరు.రాయలసీమకి సంబంధించి కుప్పం,మడకశిర బ్రాంచ్ కెనాళు ,,హంద్రీనీవా జీడిపల్లి అప్పర్ పెన్నార్.మరియు మల్లెమడుగు,శ్రీబాలాజీ రిజర్వాయర్, అట్లూరుపాడు,అన్నమయ్య ప్రాజెక్ట్.కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారి కృషి తో రైతన్నల కల నెరవేరే అవకాశం.బీటీపీ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్.?ఈ 19 ప్రాజెక్టుల జాబితాలో భైరవానితిప్ప (బిటిపి) ప్రాజెక్టు చేరడం వెనుక కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేసిన కృషి ప్రశంసనీయం.నియోజకవర్గ రైతాంగ ఇబ్బందులను,ప్రాజెక్టు ఆవశ్యకతను సీఎం దృష్టికి తీసుకువెళ్లడంలో ఆయన విజయం సాధించారు.బీటీపీ పనులు పూర్తి చేయడం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా,భూగర్భ జలాలు పెరిగి ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి,పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు పచ్చజెండా ఊపడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.యుద్ధ ప్రాతిపదికన పనులు,వేదవతి – గాజులదిన్నె,మూలపల్లి వంటి కీలక ప్రాజెక్టులను కూడా ఈ జాబితాలో చేర్చడం ద్వారా,సాధ్యమైనంత తక్కువ సమయంలో రైతులకు నీరు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.నిధుల విడుదల,సాంకేతిక అడ్డంకుల తొలగింపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.ఏళ్ల తరబడి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు ఈ నిర్ణయం ఒక తీపి కబురు.రాజకీయ సంకల్పం,అధికారుల సమన్వయం తోడైతే ఆంధ్రప్రదేశ్ మరోసారి అన్నపూర్ణగా విరాజిల్లడం ఖాయమని పేర్కొన్నారు.

# జేఎల్ఎం విద్యుత్ ఉద్యోగులకు మద్దతుగా సిఐటియు అనుబంధం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆందోళన నిరసన





**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్ జనవరి 27,ప్రజా జ్యోతి:**ఆత్మకూరు విద్యుత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బైఠాయించి ఆందోళన చేసిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ విద్యుత్ సిబ్బంది..ఇటీవల గ్రేడ్ 2 సిబ్బందిని జూనియర్ లైన్మెన్ గా గుర్తించి రెగ్యులర్ ఉద్యోగాలు కల్పించి కొందరు కోర్టుకు వెళ్లిన నెపంతో తిరిగి ఆ విధానాన్ని రద్దు పరిచే ప్రయత్నాన్ని నిరసిస్తూ ఈ నిరసన చేపట్టారు. తిరిగి ఈ సిబ్బందిని విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ లుగా కొనసాగించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియపరిచారు.అనంతరం విద్యుత్ శాఖ ఆత్మకూరు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను నాయక్, ఏడిఈ చిన్న స్వామి నాయక్ లకు వినతి పత్రం అందించారు. వీరి వినతి పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పిస్తామని అధికారులు తెలిపారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటియు రాష్ట్ర నాయకులు శివప్రసాద్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హజరత్ మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి ఎస్. విజయరామిరెడ్డి, అధ్యక్షులు సి హెచ్ ఓంకార్, మహేష్ రెడ్డి, నరసింహారెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం.

### బంకుల్లో హెల్మెట్ ధరిస్తేనే పెట్రోల్ వెయ్యాలి.




**కళ్యాణదుర్గం : జనవరి 27,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని పోలీసు స్టేషన్ నందు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ గారి ఆదేశాల మేరకు మరియు డిఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా వాహన దారులకు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త పట్ల సూచించడం జరిగింది.ముఖ్యంగా పెట్రోల్ బ్యాంకు యాజమాన్యానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పట్టించుకోవడానికి వస్తే పెట్రోల్ వెయ్యకూడదని,హెల్మెట్ ధరిస్తేనే పెట్రోల్ వేయాలి నో హెల్మెట్ నో పెట్రోల్ అని ఒక బోర్డు రూపంలో పెట్రోల్ బంకుల ముందు ఉంచి ప్రజలకు తెలియజేయాలని పెట్రోల్ బంక్ యాజమాన్యానికి హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవిబాబు,ఆర్.టి.ఓ.రమేష్,ఆర్టీసీ డియం.రామచంద్ర,పట్టణ సిఐ.హరినాథ్,వివిధ పాఠశాలల యాజమాన్యాలు,లారీ ఓనర్స్ యాజమాన్యలు,పెట్రోల్ బంక్ యాజమాన్యలు,డ్రైవర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు న్యాయం చేయాలి

### – డివైఎఫ్ఐ

**బద్వేల్ జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్):** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల ఉద్యోగాల కోసం జిల్లాలో వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని అటువంటి వారికి న్యాయం చేయాలని పోస్టుల భర్తీ ప్రక్రియలో అధికారులు ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి ముడియం చిన్ని,వీరనాల శివకుమార్ తెలిపారు. మంగళవారం నాడు కడప కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ చెరుకూరి.శ్రీధర్ గారికి డీఖీ× ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి మూడవ తేదీ నుండి 11వ తేదీ వరకు నిరుద్యోగుల నుంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల కోసం నిరుద్యోగ అభ్యర్థుల నుంచి అప్లికేషన్ ప్రక్రియను ప్రారంభించారు. కడపలో సర్వ శిక్ష అభియాన్ కార్యాలయం లో అప్లికేషన్లు నిరుద్యోగుల నుంచి స్వీకరించడం జరిగింది అయితే జిల్లాలో 35 పోస్టులకు గాను 3500 అప్లికేషన్లు నిరుద్యోగులు పోస్టుల కోసం దరఖాస్తులు అప్లై చేశారు. అయితే ఈ పోస్టుల భర్తీ ప్రక్రియలో అనుమానాలు కలుగజేస్తున్నాయని తెలిపారు. ఉద్యోగాలకు అప్లై చేసుకున్న నిరుద్యోగుల కు అధికారిక గుర్తింపుతో అక్నాలెడ్జిమెంట్ రసీదు ఇవ్వలేదని క్రమ సంఖ్య వేసి నిరుద్యోగులకు పేపర్ ఇచ్చారని అన్నారు. అదే విధంగా పోస్టుల భర్తీ ప్రక్రియ గురించి నిరుద్యోగుల అప్లికేషన్లు వంటివి ఇతర సమాచార వెబ్ సైట్లలో ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. అంతే కాకుండా రాజకీయ జోక్యం వంటివి జరుగుతున్నాయన్న ప్రచారం విస్తృతంగా జరుగుతునదని అన్నారు. కావున నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా అప్లై చేసిన నిరుద్యోగుల పేర్లు అప్లికేషన్ వివరాలు వెంటనే అధికారికి వెబ్సైట్లో పొందుపరిచి నియామక ప్రక్రియపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ముఖ్యంగా రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని సంబంధిత కార్యాలయాల ద్వారా అధికారిక ప్రకరణ విడుదల చేసి నిరుద్యోగులు నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో పోస్టులలో అవకతవకలు జరుగుతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్,రమణ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,